# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 269 గురువారం 25 ఏప్రిల్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## కులగణన అంటే మోడీ భయపడుతున్నారు



- ఓబిసినని చెప్పుకుని ఇప్పుడు కులమే లేదంటున్నారు
- అధికారంలోకి వచ్చాక కులగణనకే తొలి ప్రాధాన్యం
- కాంగ్రెస్ మేనిఫెస్టో విప్లవాత్మకం.. సంపన్నులతో సమానంగా బడుగులకూ సాయం
- ప్రధాని మోడీ ఆరోపణలకు రాహుల్ గాంధీ కౌంటర్

## కాంగ్రెస్ రహస్య అజెండా బట్టబయలు

- కాంగ్రెస్ తన మరో విధానాన్ని ఇప్పుడు బయటపెట్టింది
- తల్లితండ్రుల నుంచి సంక్రమించే ఆస్తులపై పన్ను విధిస్తామని కాంగ్రెస్ స్పష్టం చేసింది
- వారసత్వ పన్ను విధిస్తామని కాంగ్రెస్ చెబుతోందని
- ఓబీసీ కోటాకు కాంగ్రెస్ తూట్లు : మోదీ వార్నింగ్
- అప్పట్లో కాంగ్రెస్ తన ప్రయత్నాల్లో పూర్తిగా విజయవంతం కాలేదు
- మళ్లీ అదే గేమ్‌ను మరోసారి ప్రయోగించాలని కాంగ్రెస్ కోరుకుంటోంది





## ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలదే పైచేయి

- తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల
- ఇంటర్ ఫలితాల్లో కేవలం 69.46 శాతం మాత్రమే ఉత్తీర్ణత
- ఫలితాల్లో ఫస్ట్ ఇయర్60.01 శాతం, సెకండ్ ఇయర్ 64.19 శాతం మాత్రమే ఉత్తీర్ణత శాతం
- 71.7 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లా మొదటి స్థానం
- 71.58 శాతంతో మేడ్చల్ రెండో స్థానంలో

హైదరాబాద్

తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాలు వెలువడ్డాయి. ఇంటర్ ఫలితాల్లో కేవలం 69.46 శాతం మాత్రమే ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో ఫస్ట్ ఇయర్60.01 శాతం, సెకండ్ ఇయర్ 64.19 శాతం మాత్రమే ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఏడాది జనరల్ కోర్సులో రెగ్యులర్ విద్యార్థులు 4,01,445 మంది, ప్రైవేట్ విద్యార్థులు 54,228 మంది, వొకేషనల్ రెగ్యులర్ 42,723, -మిగతా3లో

# మోదీ, కేసీఆర్ ఇద్దరూ తోడుదొంగలే



- కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప గా మార్చారు
- కెసిఆర్ సికింద్రాబాద్ సీటును బిజెపికి తాకట్టు పెట్టారు
- దానం నాగేందర్ నామినేషన్ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కెసిఆర్ సికింద్రాబాద్ సీటును బిజెపికి తాకట్టు పెట్టారు
- తెలంగాణకు రెండో రాజధానిగా వరంగల్‌కు అన్ని అర్హతలున్నాయి
- మోదీ, కేసీఆర్ ఇద్దరూ తోడుదొంగలే
- కేసీఆర్ రాష్ట్రాన్ని ఢిల్లీలో మోదీకి తాకట్టు పెట్టారు
- 'మామా, అల్లుళ్లు తోక తెగిన బల్లుల్లా ఎగురుతున్నారు

హైదరాబాద్/వరంగల్

లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో తెలంగాణ కాంగ్రెస్ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి దూకుడు పెంచారు. డబుల్ డిజిట్ సీట్లలో గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ, బీఆర్ఎస్‌లపై సీఎం రేవంత్‌రెడ్డి విరుచుకుపడ్డారు. సికింద్రాబాద్‌లో దానం నాగేందర్ గెలుపుతో 2004, 2009 రిపీట్ అవుతుందన్నారు రేవంత్‌రెడ్డి. సికింద్రాబాద్‌లో ఎవరు ఎంపీగా గెలిస్తే కేంద్రంలో ఆ పార్టీదే గెలుపన్నారు. దత్తాత్రేయ, కిషన్‌రెడ్డిలు సికింద్రబాద్ ఎంపీలుగా గెలిచి కేంద్రంలో మంత్రి అయ్యారని, వారు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలంటూ రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సికింద్రాబాద్‌లో బీజేపీ గెలుపుకోసమే.. బీఆర్ఎస్ పద్మారావును బరిలో నిలిపిందని విమర్శించారు. బీఆర్ఎస్ తోపాటు.. బీజేపీపై కూడా రేవంత్ ఫైర్ అయ్యారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మతాలపేరుతో చిచ్చుపెట్టి కేంద్రంలోని మోదీ సర్కార్ ఓట్లు దండుకుంటోందని ధ్వజమెత్తారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌రావుతో కలిసి బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దానం నాగేందర్ నామినేషన్ దాఖలుకు ముందు ప్యారడైజ్, ప్యాట్నీ సెంటర్, సికింద్రాబాద్ మహంకాళి స్ట్రీట్‌లో నిర్వహించిన రోడ్ షోలో ఈ వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్‌కు ఓటేస్తే బిజెపికి లాభం జరుగుతుందని, కెసిఆర్ సికింద్రాబాద్ సీటును బిజెపికి తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావును ఓడించి కెసిఆర్ తన బిడ్డ కవితకు బెయిల్ తెచ్చుకుంటారని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. -మిగతా3లో

## పార్లమెంట్ ఎన్నికల్లో బలం ఇస్తే..

# కాంగ్రెస్ మెడలు వంచుతం



- సక్కగున్న తెలంగాణలో ఉడుమ్ముల్లా సొచ్చి అవస్థలు తెస్తున్నరు..
- కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన కేసీఆర్
- మనకు శత్రువే కాంగ్రెస్ పార్టీ
- అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలో వచ్చింది కాంగ్రెస్ పార్టీ
- రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతానని ఓ మంత్రి అంటాడు
- రైతులు చెప్పులు కూడా గట్టిగానే ఉన్నాయని కాంగ్రెస్ నేతలకు చెప్పా
- తెలంగాణ వచ్చాక పంటలు ఎండాయంటే ఇదే తొలిసారి.
- కరెంట్ కోతలెందుకు వస్తున్నాయి? ఎక్కడికి పోయింది కరెంట్? ఎందుకు ప్రజలను బాధపెడుతున్నారు.
- కరెంట్‌ను ఇవ్వడం కూడా చేతకావడం లేదా?.
- మిషన్ భగీరథ ఎందుకు నడపలేకపోతున్నారు లేదు? అది మీ చేతకాని తనం కాదా?

మిర్యాలగూడ

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిప్పులు చెరిగాయి. బస్‌యాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం మిర్యాలగూడలో జరిగిన కార్యక్రమం లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ రోజు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మళ్లీ మీ దర్శనానికి రావడం జరిగింది. ఏం జరుగుతుంది ఈ రాష్ట్రంలో. నాలుగైదు నెలల కిందట ధీమాగా ఉన్న రైతు ఈ రోజు దిగాలుపడి చాలా బాధలో ఉన్నాడు. ఆ నాడు నేను నీళ్ల కోసం, నిధుల కోసం, కరెంటు కోసం, మన ప్రజల కోసం ఉద్యమిస్తే.. 15 సంవత్సరాల పోరాటం తర్వాత బ్రహ్మాండం గా మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం' అన్నారు. తెలంగాణ బతుకే నీళ్లపై పోరాటం.. 'ఆ నాటి నుంచి ఈనాటి వరకు మన పోరాటం నీళ్లు. తెలంగాణ బతుకే నీళ్లపై పోరాటం. ఈ జిల్లాల్లో మంత్రులున్నారు. ఇరిగేషన్ మినిస్టర్ స్వయంగా ఇక్కడ ఉన్నడు. వీళ్లు దద్దమ్మల్లా పోయి నాగార్జున సాగర్ కట్టపై కేంద్రానికి, కేఆర్ఎంబీకి అప్పగించారు. మీరంతా కళ్లారా చూశారు. మీ అందరినీ -మిగతా3లో



## కవిత బెయిల్‌పై మే మొదటి వారంలో తీర్పు


- కవిత బెయిల్ పిటిషన్‌లపై ముగిసిన వాదనలు
- సీబీఐ కేసులో మే 2న బెయిల్ జడ్జిమెంట్
- ఈడీ కేసులో మే 6న బెయిల్‌పై తీర్పు

న్యూఢిల్లీ

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్‌పై బుధవారం రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిగింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ), సీబీఐ కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టులో వాదనలు ముగిశాయి. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సీబీఐ కేసులో మే 2న తీర్పు వెల్లడించనుంది. అదే విధంగా ఈడీ కేసులో -మిగతా3లో

# కాంగ్రెస్ రహస్య అజెండా బట్టబయలు

**మధ్యప్రదేశ్ :** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ లక్ష్యంగా తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ రోజుకో అంశంతో ఆ పార్టీని ఇరకాటంలో పెడుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని బెతుల్‌లో బుధవారం జరిగిన ర్యాలీలో ఓబీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ తీరును మోదీ దుయ్యబట్టారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన క్రమంలో ఏపీలో ఆ పార్టీ తొలుత మత ప్రాతిపదికన రిజర్వేషన్ ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. అప్పట్లో కాంగ్రెస్ తన ప్రయత్నాల్లో పూర్తిగా విజయవంతం కాలేదని అన్నారు. మళ్లీ అదే గేమ్‌ను మరోసారి ప్రయోగించాలని కాంగ్రెస్ కోరుకుంటోందని చెప్పారు. ఓబీసీ కోటా కింద కర్నాటకలో ఓబీసీలు పొందే రిజర్వేషన్ కోటాకు కత్తెర వేసేందుకు ముస్లింలందరినీ ఓబీసీ కోటాలో చేర్చిందని వివరించారు. కాంగ్రెస్ చేపట్టిన ఈ చర్య దేశవ్యాప్తంగా ఓబీసీ వర్గాలకు హెచ్చరిక సంకేతం వంటిదని ప్రధాని పేర్కొన్నారు. ఇక అంతకుముందు రాష్ట్రంలోని సాగర్‌లో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ వారసత్వ పన్నును తెరపైకి తీసుకువస్తోందని విమర్శించారు. తల్లితండ్రుల నుంచి వారసత్వంగా సంక్రమించే ఆస్తిపై పన్ను విధించాలని ఆ పార్టీ సలహాదారు సూచించారని చెప్పారు.



లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలతో విరుచుకుపడుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని సాగర్‌లో బుధవారం జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ కాంగ్రెస్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ తన మరో విధానాన్ని ఇప్పుడు బయటపెట్టిందని అన్నారు. వారి రహస్య అజెండా బయటకు వచ్చిందని అంటూ వారసత్వ పన్ను విధిస్తామని కాంగ్రెస్ చెబుతోందని ప్రధాని వివరించారు.

తల్లితండ్రుల నుంచి సంక్రమించే ఆస్తులపై పన్ను విధిస్తామని కాంగ్రెస్ స్పష్టం చేసిందని అన్నారు. మీరు కష్టపడి సంపాదించిన ఆస్తిని మీ పిల్లలకు ఇచ్చే క్రమంలో మీ ఆస్తిలో దాదాపు సగం పన్ను పేరుతో కాంగ్రెస్ లాగేసుకుంటుందని ఆరోపించారు. భారత కుటుంబ విలువల గురించి కాంగ్రెస్‌కు ఏమీ తెలియదని ప్రధాని మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ మంత్రం ఒకటేనని, జీవితంలోనూ..మరణించిన తర్వాత కూడా లూటీ చేయడమే ఆ పార్టీ ఉద్దేశమని విమర్శించారు. మధ్యతరగతి ప్రజల వద్ద అధిక మొత్తంలో పన్నులు వసూల్ చేయాలని గాంధీ కుటుంబానికి చెందిన సలహాదారుడు కామెంట్ చేశారని, ఇప్పుడు మరింత దూకుడుగా ఆయన మాట్లాడారని, వారసత్వ సంపదపై పన్ను వసూల్ చేయాలని కాంగ్రెస్ ప్లాన్ వేస్తోందని అంతకుముందు చత్తీస్‌ఘడ్‌లో జరిగిన ఓ ఎన్నికల ప్రచార సభలో మోదీ ఆరోపించారు.

# కులగణన అంటే మోడీ భయపడుతున్నారు

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోపై ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం ఘాటుగా జవాబిచ్చారు. ఇది రాజకీయ సమస్య కాదని, దేశ జనాభాలో 90 శాతం ఉన్న బడుగు వర్గాలకు న్యాయం చేయడమే తన జీవితాశయమని రాహుల్ ప్రకటించారు. దేశ భక్తులమని తమను తాము చెప్పుకుంటున్న వారు కుల గణన ద్వారా దేశానికి ఎక్స్‌రే తీస్తామంటే భయపడిపోతున్నారని రాహుల్ విమర్శించారు. బుధవారం నాడిక్కడ సమృద్ధ భారత్ ఫౌండేషన్ నిర్వహించిన సామాజిక్ న్యాయ్ సమ్మేళన్‌లో రాహుల్ ప్రసంగిస్తూ అయోధ్య రామాలయ ప్రాణ ప్రతిష్టా మహోత్సవంలో కాని పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవంలో కాని ఒక్క దళితుడు కాని గిరిజనుడు కాని ఓబిసి వ్యక్తి కాని కనిపించలేదని, పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి దేశానికే తొలి ఆదివాసీ రాష్ట్రపతి అయిన ద్రౌపది ముర్ముకు ఆహ్వానం కూడా లేదని చెప్పారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోపై ప్రధాని ఆరోపణలను తిప్పికొడుతూ అది విప్లవాత్మకమైన మేనిఫెస్టోగా ఆయన అభివర్ణించారు. తమ మేనిఫెస్టో చూసి ప్రధాని మోదీ భయకంపితులయ్యారని ఆయన వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా తాను ఓబిసినంటూ ప్రతిఒక్కరికి చెప్పుకుంటున్న మోదీ తాను కుల గణన గురించి మాట్లాడడం ప్రారంభించగానే అసలు కులమే లేదంటూ మాట్లాడుతున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. అసలు కులమే లేకపోతే నేను ఓబిసిని అంటూ ఎందుకు చెప్పుకున్నారని ప్రధాని మోడీని రాహుల్ నిలదీశారు. ఆ తర్వాత పేద, ధనిక అనే రెండే కులాలు ఉన్నాయంటూ మోదీ చెప్పడం ప్రారంభించారని, ఆయన మాటలే నిజమైతే పేదలను లెక్కిద్దామని, 90 శాతం పేదలు దళితులు, ఆదివాసీలు, ఓబిసిలే ఉంటారని రాహుల్ చెప్పారు.

సంపన్నులలో ఈ కులాల వారు మీకు కనపడరని ఆయన అన్నారు. తనకు ఇది రాజకీయ సమస్య కాదని, ఇది తనకు జీవితాశయమని రాహుల్ చెప్పారు. రాజకీయ సమస్యలకు, జీవాతాశయానికి చాలా తేడా ఉంటుందని, రాజకీయాలలో రాజీపడడాలు ఉంటాయి కాని జీవితాశయాలలో ఉండవని ఆయన అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తమ ప్రథమ ఎజెండా కులగణనేనని ఆయన ప్రకటించారు. దేశంలోని మీడియా, న్యాయ వ్యవస్థ, ప్రైవేట్ ఆసుపత్రులు, బడా కంపెనీలు వంటి రంగాలలో దళితులు, ఆదివాసీలు, ఓబిసిల ఉనికి చాలా తక్కుగా ఉందని ఆయన తెలిపారు.నాకు కులాల పట్ల ఆసక్తి లేదు.



నాకు న్యాయం అంటేనే ఆసక్తి. నేడు దేశంలోని 90 శాతం మందికి అన్యాయం జరుగుతోంది. న్యాయం జరగాలని నేను మాట్లాడిన ప్రతిసారి దేశంలో చీలికలు తేవడానికి ప్రయత్నిస్తున్నారంటూ ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారు. భారతదేశానికి మంచి జరగాలని దేశభక్తి ఉన్న ప్రతిఒక్కరూ కోరుకుంటారు. అందు కోసం 90 శాతం జనాభా శక్తిని మనం వినియోగించుకోవాలి. తమను తాము దేశభక్తులమని చెప్పుకుంటున్న వారు ఎక్స్‌రే అంటే భయపడిపోతున్నారు అంటూ రాహుల్ వ్యాఖ్యానించారు. తన ఆర్థిక ఎజెండాను ఆయన వివరిస్తూ బడా వ్యాపార సంస్థలకు సాయం చేయకూడదని లేదా ప్రోత్సహించకూడదని తాను చెప్పడం లేదని, వారికి రూ. 100 ఇస్తే దేశంలోని 90 శాతం జనాభాకు కూడా అంతే మొత్తాన్ని ఇవ్వాలని తాను చెబుతున్నానని రాహుల్ చెప్పారు.

కనీసం ఇందు కోసం చర్యలు తీసుకుంటామని కూడా వారి నోటి నుంచి రావడం లేదని ఆయన బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు. దేశంలోని బడుగు వర్గాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆమడ దూరంలో ఉంచుతోందని ఆయన ఆరోపించారు. అయోధ్యలో రామాలయం ప్రాంరభించినపుడు నేను మిమిల్ని(దళితులు, ఆదివాసీలు, ఓబిసిలు) చూడలేదు. పార్లమెంట్ భవనం ప్రారంభించినపుడు ఆదివాసీ మహిళ అయిన రాష్ట్ర ద్రౌపది ముర్ము అక్కడ లేరు. దీన్ని బట్టి అర్థమవుతున్నదేమిటంటే అధికారాన్ని పంచుకోవాల్సి వచ్చినపుడు మీకు అక్కడ స్థానం ఉండదు.

దేశానికి ప్రథమ మహిళ అయిన ఫష్ట్రపతి పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాల్సి ఉండగా ఆమెను దూరం పెట్టారు అంటూ రాహుల్ ఆరోపించారు. తనపై జరుగుతున్న మాటల దాడిని ఆయన ప్రస్తావిస్తూ తనకు రాజకీయాలపై ఆసక్తి కాని శ్రద్ధ కాని లేవని మీడియా చెబుతుంటుందని ఆయన విమర్శించారు. భూ సేకరణ బిల్లు, నరేగా, నియంగిరి, భట్టా పర్సోల్ సీరియస్ అంశాలు కావా అని ఆయన ప్రశ్నించారు. దేశంలోని అత్యధిక శాతానికి చెందిన వర్గాల గురించి మట్లాడితే తనను రాజకీయాలకు నాన్ సీరియస్ అంటారని, అదే అమితాబ్ బచ్చన్, ఐశ్వర్యా రాయ్ గురించి మాట్లాడితే సీరియస్(సమస్యలు) అంటారని రాహుల్ మీడియాకు చురకలు అంటించారు.

## ఓటింగ్ గందరగోళం.. నలుగురు అధికారుల అరెస్ట్



**కోజికోడ్:** కేరళ కోజికోడ్‌లోని పెరువాయల్‌లో ఇంటి వద్ద ఓటింగ్ ప్రక్రియ గందరగోళానికి సంబంధించిన సంఘటనకు సంబంధించి నలుగురు ఎన్నికల అధికారులను అరెస్టు చేసి బెయిల్‌పై విడుదల చేశారు. మావూరు ఎస్ఐ పీఎన్ మురళీధరన్ ఆధ్వర్యంలో అరెస్టులు జరిగాయి. అరెస్టయినవారిలో ప్రత్యేక పోలింగ్ అధికారి, కోడెంచెరి ప్రభుత్వ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కేటీ మంజుష, పోలింగ్ అధికారి, పరప్పిల్ ఎంఎంవీహెచ్‌ఎస్ఎస్ యూపీ అసిస్టెంట్ సీవీ ఫహ్మిదా, మైక్రో అబ్జర్వర్, కోజికోడ్ ప్రభుత్వ న్యాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పీకే అనీస్, బూత్ లెవల్ ఆఫీసర్, మన్నూరు సీఎంహెచ్‌ఎస్ఎస్ ఉపాధ్యాయుడు హరీష్ కుమార్ ఉన్నారు. కోజికోడ్ పార్లమెంటరీ నియోజక వర్గంలోని కున్నమంగళం నియోజకవర్గంలోని బూత్ నంబర్ 84లో గత శుక్రవారం ఈ సంఘటన జరిగింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒక ఓటరుకు కేటాయించిన ఓటు గల్లంతైనట్లు తేలింది. పాయంపురత్ జానకి అమ్మ (91)కు బదులుగా కొడస్సేరి జానకి అమ్మ (80)తో అధికారులు ఓటు వేయించడంతో ఈ పరిస్థితి తలెత్తింది.

# ముగిసిన రెండో విడత ప్రచారం

**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికలు 2024 కోసం రెండో దశ ఓటింగ్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. బుధవారం సాయంత్రం నుంచి రెండో విడత ఎన్నికల ప్రచారానికి తెరపడింది. దీని తర్వాత ఏప్రిల్ 26న 13 రాష్ట్రాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ సీట్ల ఫలితాలు కూడా జూన్ 4న ఏకకాలంలో వెలువడనున్నాయి. ఓటింగ్ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. మరోవైపు మూడో విడత ఓటింగ్‌కు నామినేషన్ల ఉపసంహరణ తేదీ ముగియడంతో మొత్తం అభ్యర్థులపై స్పష్టత వచ్చింది. మూడో దశలో మే 7న 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 95 స్థానాలకు పోలింగ్ జరగనుంది.

**95 స్థానాల్లో 1351 మంది అభ్యర్థులు పోటీ**

మూడో దశలో 95 నియోజకవర్గ స్థానాలకు మొత్తం 1,351 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మూడో విడత ఓటింగ్ కోసం మొత్తం 2,963 నామినేషన్ ఫారాలు సమర్పించినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. వారి విచారణ తర్వాత 1,563 ఆర్మ్ఫ మాత్రమే సరైనవని తేలింది. వీరిలో 212 మంది తమ పేర్లను ఉపసంహరించుకోగా, 1,351 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు.

రెండో దశలో ఏ రాష్ట్రంలో ఎన్ని స్థానాల్లో ఓటింగ్

రాష్ట్రం లోక్‌సభ స్థానాల సంఖ్య


అస్సాం 05, బీహార్ 05 ఛత్తీస్‌గఢ్ 03 జమ్మూ కాశ్మీర్ 01 కర్ణాటక 14 కేరళ 20 మధ్యప్రదేశ్ 06 మహారాష్ట్ర 08 రాజస్థాన్ 13 త్రిపుర 01 ఉత్తర ప్రదేశ్ 08 పశ్చిమ బెంగాల్ 03

రెండో దశలో ఏ రాష్ట్రంలోని ఏయే స్థానాల్లో పోలింగ్

త్రిపుర: త్రిపుర తూర్పు

జమ్మూ కాశ్మీర్: జమ్మూ లోక్‌సభ

పశ్చిమ బెంగాల్: డార్జిలింగ్, రాయ్‌గంజ్, బలూర్‌ఘాట్



అస్సాం: దర్రాంగ్-ఉదల్గురి, డిఫు, కరీంగంజ్, సిల్చార్, నాగావ్

బీహార్: కిషన్‌గంజ్, కతిహార్, పూర్నియా, భాగల్పూర్, బంకా

ఛత్తీస్‌గఢ్: రాజ్‌నంద్‌గావ్, మహాసముంద్, కంకేర్

మధ్యప్రదేశ్: తికమ్‌గఢ్, దామోహ్, ఖజురహో, సత్నా, రేవా, హోషంగాబాద్

మహారాష్ట్ర: బుల్దానా, అకోలా, అమరావతి, వార్ధా, యవత్మాల్-వాషిం, హింగోలి, నాందేడ్, పర్భాని.

ఉత్తరప్రదేశ్: అమ్రోహా, మీరట్, బాగ్‌పట్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, బులంద్‌షహర్, అలీఘర్, మధుర.

రాజస్థాన్: టోంక్-సవాయి మాధోపూర్, అజ్మీర్, పాలి, జోధ్‌పూర్, బార్మర్, జలోర్, ఉదయపూర్, బన్స్వారా, చిత్తోర్‌ఘర్, రాజ్‌సమంద్, భిల్వారా, కోట, ఝులావర్-బారా.

కర్ణాటక: ఉడిపి-చిక్‌మగళూరు, హాసన్, దక్షిణ కన్నడ, చిత్రదుర్గ, తుమకూరు, మాండ్య, మైసూర్, చామరాజనగర్, బెంగళూరు రూరల్, బెంగళూరు నార్త్, బెంగళూరు సెంట్రల్, బెంగళూరు సౌత్, చిక్కబల్లాపూర్, కోలార్.

కేరళ: కాసరగోడ్, కన్నూర్, వడకర, వాయనాడ్, కోజికోడ్, మలప్పురం, పొన్నాని, పాలక్కాడ్, అలత్తూర్, త్రిస్సూర్, చాలకుడి, ఎర్నాకులం, ఇడుక్కి, కొట్టాయం, అలప్పుజ, మావేలిక్కర, పతనంతిట్ట, కొల్లం, అట్టింగల్, తిరువనంతపురం.

# లోక్‌సభ బరిలో అఖిలేశ్.. మళ్లీ అక్కడి నుంచే

**లక్నో:** సమాజ్‌వాదీపార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్ సీటు నుంచి లోక్‌సభకు పోటీ చేయనున్నారు. ఈ విషయాన్ని పార్టీ నేత రాంగోపాల్‌యాదవ్ బుధవారం(ఏప్రిల్24) ప్రకటించారు. అఖిలేశ్ కన్నౌజ్ నుంచి గురువారం నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఎంపీగా పోటీ విషయాన్ని అఖిలేశ్‌ను మీడియా అడగ్గా నామినేషన్ వేసినపుడు తెలుస్తుందన్నారు. కన్నౌజ్ నియోజకవర్గం నుంచి ఎస్పీ తరపున తొలుత తేజ్‌ప్రతాప్ యాదవ్ బరిలో ఉంటారని ప్రకటించారు. అయితే తేజ్‌ప్రతాప్ అభ్యర్థిత్వాన్ని పార్టీ శ్రేణులు ఒప్పుకోకపోవడంతో అఖిలేశ్ స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. గతంలో ఎస్పీకి కంచుకోటగా ఉన్న కన్నౌజ్ నియోజకవర్గం నుంచి అఖిలేశ్ ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లడంతో ఎంపీ పదవికి దూరమయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కన్నౌజ్ సీటును బీజేపీ కైవసం చేసుకుంది.



## దిగొచ్చిన పతంజలి

**న్యూఢిల్లీ :** పతంజలి ప్రకటనల వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎన్నిసార్లు మందలించినా తీరు మార్చుకోవడం లేదంటూ సుప్రీంకోర్టు ఇప్పటికే అక్షింతలు వేసింది. ఆ తరవాత రామ్‌దేవ్ బాబాతో పాటు ఆచార్య బాలకృష్ణ స్పందించారు. కోర్టుకు క్షమాపణలు చెప్పారు. అయితే... పేపర్లలో పతంజలి ప్రకటనలు ఏ సైజ్‌లో అయితే వేస్తారో అదే సైజ్‌లో క్షమాపణలు చెబుతూ ప్రకటనలు వేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఇప్పటికే ఓ రోజు యాడ్స్ వేసిన పతంజలి వరుసగా రెండోరోజూ ప్రకటన ఇచ్చింది. "బీనిఇనీనిటతిబితినీనిజీశ్రీశ్రీఎ జీజూనీశ్రీనీణతిబవ" పేరుతో పెద్ద పెద్ద ప్రకటనలు వేయించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేసినందుకు అందరినీ క్షమాపణలు కోరుతున్నట్టు అందులో పేర్కొంది. "ఇప్పటి వరకూ మా ప్రకటనల్లో వచ్చిన తప్పులకు క్షమాపణలు కోరుతున్నాను. ఇలాంటి పొరపాటు మళ్లీ జరగకుండా జాగ్రత్తపడతాం. ఇకపై నిబద్ధతగా ఉంటాం"సుప్రీంకోర్టు దెబ్బకి దిగొచ్చిన పతంజలి, క్షమాపణలు కోరుతూ న్యూస్‌పేపర్‌లలో భారీ ప్రకటనలుఅంతకు ముందు సుప్రీంకోర్టు పతంజలిపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపింది. పతంజలి ఉత్పత్తులపై న్యూస్ పేపర్‌లలో భారీ ఎత్తున ప్రకటనలు ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. క్షమాపణలు కూడా అదే స్థాయిలో చెప్పాలని స్పష్టం చేసింది. జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనానికి రామ్‌దేవ్ బాబా వివరణ ఇచ్చారు. దాదాపు 67 వార్తాపత్రికల్లో క్షమాపణలు కోరుతూ ప్రకటనలు ఇచ్చినట్టు వెల్లడించారు. వీటి కోసం తమ సంస్థ రూ.10 లక్షలు ఖర్చు చేసినట్టు తెలిపారు. అయితే...క్షమాపణలు చెప్పిన తీరునీ తప్పుబట్టింది కోర్టు. "మీరు ఇచ్చిన ప్రకటనల సైజ్‌ని మార్చి మాకు చూపించకండి. వాటిని ఏ సైజ్‌లో ప్రింట్ చేయించారో చెప్పండి. ఇంత చిన్నగా ఉంటే మైక్రోస్కోప్‌లు పెట్టుకుని చూడాలా..? కేవలం పేపర్‌మీద కనిపిస్తే చాలదు. అందరికీ కనిపించాలి"

## వీవీప్యాట్ స్లిప్పుల తనిఖీ.. తీర్పు రిజర్వు చేసిన సుప్రీంకోర్టు




**న్యూఢిల్లీ:** ఎన్నికల ప్రక్రియను నియంత్రించే అధికారం తమకు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్(ఈవీఎం)లలో వేసిన మొత్తం ఓట్ల వీవీప్యాట్ స్పిప్పులు వెరిఫై చేయాలని వేసిన పిటిషన్‌లపై బుధవారం(ఏప్రిల్24) మరోసారి విచారణ జరిపిన అత్యున్నత కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగసంస్థ అయిన ఎన్నికల కమిషన్ ఏ పనిచేయాలన్నది తాము సూచించలేమంది. ఎన్నికల్లో మొత్తం వీవీప్యాట్ స్లిప్పుల వెరిఫికేషన్‌పై సుప్రీంకోర్టు బుధవారమే తీర్పు వెలువరించాల్సి ఉంది. అయితే ఈ విషయంలో తమకు ఉన్న పలు సందేహాలపై న్యాయమూర్తులు ఈసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తీర్పు రిజర్వు చేశారు.

## ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ సొమ్మసిల్లిన గడ్కరీ




**యవత్మాల్:** కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత నితిన్ గడ్కరి (%చీఱఅ ±ఱంఎఖఱ్తీఱ%) మహారాష్ట్రలోని యవత్మాల్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురయ్యారు. స్టేజిపై ప్రసంగిస్తుండగానే ఆయన సొమ్మసిల్లారు. దీంతో భద్రతా సిబ్బంది, నేతలు కిందకు పడిపోకుండా పట్టుకున్నారు. వైద్యులు తక్షణ చికిత్స అందించడంతో ఆయన కోలుకున్నారు. లోక్‌సభ తొలి విడత ఎన్నికల్లో నాగపూర్ నుంచి బీజేపీపీ అభ్యర్థిగా నితిన్ గడ్కరి పోటీ చేశారు. రెండో విడతలో యవత్మాల్ నియోజకవర్గం నుంచి ఏక్‌నాథ్ షిండే శివసేన వర్గం నుంచి పోటీ చేస్తున్న రాజశ్రీ పాటిల్ తరఫున నితిన్ గడ్కరి బుధవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగానే సభికులను ఉద్దేశించి గడ్కరి ప్రసంగిస్తూ సొమ్మసిల్లారు. వడదెబ్బ కారణంగానే గడ్కరి సొమ్మసిల్లిపడినట్టు పార్టీ నేతలు తెలిపారు.

## 'హైకోర్టు తీర్పు ఇవ్వడం లేదు'.. సుప్రీంకోర్టుకు మాజీ సీఎం సోరెన్



జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో కొత్త పిటిషన్ దాఖలు చేశారు. తన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు ఇవ్వడం లేదంటూ తాజా పిటిషన్‌లో పేర్కొన్నారు. ఫిబ్రవరి 28న వాదనలు పూర్తి కాగా, హైకోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసిందని.. ఇప్పటి వరకు ఎలాంటి తీర్పు ఇవ్వలేదని లేదని తెలిపారు. ఈ మేరకు సోరెన్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్.. అత్యవసర విచారణ జరపాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ముందు ప్రస్తావించారు. హైకోర్టు తీర్పు నిరాకరించడం వల్ల తరువాత ఏం చేయాలనే విషయంలో సోరెన్ ప్రతిష్టంభనలో ఉన్నారని పేర్కొన్నారు. చట్టపరమైన పరిష్కారాల కోసం ఆయన ముందుకు వెళ్లలేకపోతున్నారని తెలిపారు. తాము మళ్లీ హైకోర్టుకు వెళ్లి కనీసం తీర్పు ఇవ్వాలని కోరినా జడ్జి ఏం స్పందించలేదని చెప్పారు. సోరెన్ ఇక జైల్లోనే ఉంటారా? లోక్‌సభ ఎన్నికలు కూడా ముగిసిపోతాయి. అప్పుడు మేము ఎక్కడికి వెళ్తాం' అని తెలిపారు. దీనిపై స్పందించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా .. ప్రధాన న్యాయమూర్తి సెక్రటేరియట్ ఈ అంశాన్ని విచారించే తేదీలను ప్రకటిస్తుందని పేర్కొన్నారు. కాగా మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోరెన్‌ను జనవరి 31న అరెస్టు చేసింది. ఈ కేసులో గతంలోనే సోరెన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కానీ ఫిబ్రవరి 2న హైకోర్టుకు వెళ్లాలని సుప్రీం తెలిపింది. సోరెన్ ప్రస్తుతం రాంచీలోని బిర్సా ముండా జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

# కవిత బెయిల్‌పై మే మొదటి వారంలో తీర్పు

-మొదటి పేజీ తరువాయి

బెయిల్‌పై మే6న తీర్పు వెల్లడిస్తామని కోర్టు పేర్కొంది. కాగా మే7తో కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగియనుంది.

**ఈడీ వాదనలు**

పీఎంఎల్‌ఏ చట్టం సెక్షన్ 19 కింద కవితను చట్టబద్ధంగా అరెస్ట్ చేశాం అక్రమంగా అరెస్ట్ చేశారనే ఆరోపణల్లో వాస్తవం లేదు ఈ కేసులో క్విడ్ ప్రో కో జరిగింది. రూ. 581 కోట్ల రూపాయలు హెూల్ సేల్ వ్యాపారులు సందించారు. యిదు నుంచి 12 శాతానికి కమీషన్ పెంచారు. దానివల్ల ప్రభుత్వానికి, ప్రజలకి నష్టం జరిగింది. ఈ పాలసీలో ఇండో స్పిరిట్‌కు మేజర్ షేర్ దక్కింది. దీని ద్వారా ఈ అక్రమాలకు పాల్పడ్డారు. పాత పాలసీని పక్కన పెట్టి అక్రమ సంపాదన కోసం కొత్త పాలసీ తెచ్చారు. విజయ్ నాయర్, మనీష్ సిసోడియా ద్వారా బుచ్చిబాబు, అరుణ్ పిళ్లై కథ నడిపారు. విజయ్ నాయర్ మద్యం వ్యాపారులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. అసాధారణ లాభాలు గడించారు. బలవంతంగా మహదేవ్ డిస్ట్రిబ్యూటర్ నుంచి పక్కకు తప్పించారు. ఈ కేసులో మనీష్ సిసోడియా, కేజ్రీవాల్‌కు బెయిల్ దక్కలేదు. ఆమ్ ఆద్మీ పార్టీకి 100 కోట్ల రూపాయల లంచం అందింది. మాగుంట శ్రీనివాసులురెడ్డి కీలక స్టేట్మెంట్ ఇచ్చారు. అరవింద్ కేజ్రీవాల్‌ను మాగుంట శ్రీనివాసులురెడ్డి మద్యం వ్యాపారం కోసం ఢిల్లీ సెక్రటేరియట్ కలిశారు. కవిత ను కలవాలని కేజ్రీవాల్ చెప్పారని మాగుంట చెప్పారు. కవితను కలిసినప్పుడు 100 కోట్లు ఆప్ కి ఇస్తే ఢిల్లీ మద్యం వ్యాపారం ఇస్తారని ఆమె చెప్పింది. అందులో 25 కోట్లు కవిత మనిషి బుచ్చిబాబుకు మాగుంట చెల్లించారు. ఎల్ 1 లైసెన్స్‌లో మేజర్ షేర్ దక్కించుకేందుకు కవిత ప్రయత్నించారు. అయితే, సమీర్ మహేంద్రకు 33, మాగుంట 33, కవిత 33



శాతం వాటాలను పొందారు. బుచ్చిబాబు, మాగుంట రాఘవ వాట్సాప్ మెసేజ్‌లో ఈ సాక్షాలు దొరికాయి. మాగుంట రాఘవ అప్రూవర్ గా మారి అన్ని విషయాలను ధృవీకరించారు. ఒకసారి 15 కోట్లు, మరోసారి 10 కోట్లు బుచ్చిబాబుకు, అభిషేక్ బోయినపల్లి కి మాగుంట సిబ్బంది ఇచ్చారు అనుకూలంగా లిక్కర్ పాలసీ తయారీ కోసం ఈ లంచాలు ఇచ్చారు కోర్టు అనుమతి తోనే నిందితులు అప్రూవర్ గా మారారు అప్రూవర్‌ను ప్రలోభ పెట్టారని అనుమానిస్తే అంటే కోర్టు నిర్ణయాన్ని తప్పు పట్టడమే. అప్రూవర్‌లపై చేస్తున్న ఆరోపణలు ప్రచారం కోసం చేస్తున్న రాజకీయ వాదనలే తప్పు వాటిలో పస లేదు. ఎవరు ఎవరికి ఎలక్టొరల్ బాండ్స్ ఇచ్చారనేది ఈ కేసులో అనవసరం. చట్టం ప్రకారమే ఈ కేసు ముందుకి వెళ్ళాలి .అనేక సార్లు అరుణ్ పిళ్లై స్వచ్ఛందంగా వాంగ్మూలం ఇచ్చారు. ఈడీ బెదరించిం దని ఎప్పుడూ చెప్పలేదు. కవితకు నోటీసు ఇచ్చిన తర్వాతే అరుణ్ పిళ్లై తన వాంగ్మూలం ఉపసంహరించుకున్నారు కవిత ఒత్తిడితోనే ఆరు నెలల తర్వాత అరుణ్ పిళ్లై వాంగ్మూలం వెనక్కి తీసుకున్నారు ఈడీ బెదిరిస్తే , అప్పుడే వెనక్కి తీసుకోకుండా ఆరు నెలలు తర్వాత వాంగ్మూలం వెనక్కి తీసుకుంటారా ? కవిత, కేజ్రీవాల్, మనీష్ సిసోడియా మధ్య రాజకీయ అవగాహన ఉందని బుచ్చి బాబు స్టేట్మెంట్ ఇచ్చారు దీని ద్వారా విజయ్ నాయర్ తో కలిసి లిక్కర్ పాలసీ తయారు చేశారు పబ్లిక్ లోకి రాకముందే లిక్కర్ పాలసీ వీరికి వచ్చింది కవిత చెప్పిన అంశాలే మద్యం పాలసీలో పెట్టారు కవిత బంధువు మేకా శరణ్ ను ఇండో స్పిరిట్ లో ఉద్యోగిగా పెట్టారు ఉద్యోగానికి హాజరు కాకుండా జీతం తీసుకున్నారు విచారణ కోసం పిలిస్తే ఏడెనిమిది రోజుల పాటు మిస్ అయ్యాడు ఈ కేసుకు సంబంధించి అనేక మంది వాంగ్మూలాలు ఇచ్చారు హవాలా ఆపరేటర్స్ వాంగ్మూంలాలు ఇచ్చారు కవిత ఇచ్చిన 9 ఫోన్లలో డేటా డిలీట్ చేశారు ఎందుకు డిలీట్ చేశారంటే కవిత సమాధానం చెప్పలేదు తన ఫోన్లను పని మనుషులకు ఇచ్చారని కవిత పొంతన లేని సమాధానాలు చెపుతున్నారు పని మనుషులు డేటా ఎందుకు డిలీట్ చేస్తారు? ఫోన్లు ఇవ్వాలని కోరిన వెంటనే డేటా ఫార్మాట్ చేశారు సాక్ష్యాలు ధ్వంసం చేశారు, సాక్షులను బెదిరించారు

కాగా మంగళవారం మధ్యాహ్నం సైతం ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. అనంతరం న్యాయమూర్తి విచారణ నేటికివాయిదా వేశారు. మరోవైపు లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌజ్ అవెన్యూ కోర్టు పొడిగించిన విషయం తెలిసిందే. మరో 14 రోజులపాటు పొడిగిస్తూ మంగళవారం న్యాయమూర్తి కావేరి బవేజా ఆదేశాలు జారీ చేశారు. మే 7న ఉదయం ఆమెను కోర్టులో హాజరుపరచాలని ఆదేశించారు.

## ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలదే పైచేయి

-మొదటి పేజీ తరువాయి



ప్రైవేట్‌లో 3,884 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు..ఉదయం 11 గంటలకు హైదరాబాద్, నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. తెలంగాణ ఇంటర్ ఫస్టియర్ లో 60.01 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్ విద్యార్థులు 64.19 శాతం పాసయ్యారని అధికారులు వెల్లడించారు. ఇంటర్ ఫలితాలను ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ తోపాటు ఏబీపీ దేశంవెబ్‌సైట్‌లోనూ చూసుకోవచ్చు. ఇంటర్ సెకండియర్ ఫలితాల కోసం క్లిక్ చేయండి తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలకు మొత్తం 9.80 లక్షలకుపైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 4.78 లక్షల మంది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు, 4.43 లక్షల మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. ఇక ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరం 48,277 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 46,542 మంది విద్యార్థులు ఉన్నారు. గతేడాది మే 9న ఇంటర్ రిజల్ట్స్ విడుదల చేశారు. ఈసారి ఎన్నికల కారణంగా 15 రోజుల ముందుగానే ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలను ప్రకటిస్తున్నారు. విద్యార్థులకు సంబంధించిన మార్కుల మెమోలను నాలుగైదు రోజుల్లో అందుబాటులో ఉంచనున్నారు.

**విద్యార్థులు ఇంటర్ ఫలితాలు ఇలా చూసుకోవచ్చు..**

? ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి-
అక్కడ హోంపేజీలో లింక్ మీద క్లిక్ చేయాలి.
? విద్యార్థులు తమ హాల్‌టికెట్ నెంబరు నమోదుచేయాలి.
? కంప్యూటర్ స్క్రీన్ మీద ఫలితాలు కనిపిస్తాయి.
? ఫలితాలు డౌన్‌లోడ్ చేసుకొని ప్రింట్ తీసుకోవాలి.

పకడ్బందీగా సాగిన మూల్యాంకనం..

ఒకవైపు పరీక్షలు జరుగుతుండగానే మార్చి 10 నుంచి మూల్యాంకన ప్రక్రియ ప్రారంభించిన అధికారులు ఏప్రిల్ 10తో మూల్యాంకనం ముగించారు. గత అనుభవాల దృష్ట్యా.. ఈసారి ఎలాంటి వాటికి అవకాశం ఇవ్వొద్దని ఇంటర్ బోర్డు సూచించింది. దీంతో జవాబు పత్రాల మూల్యాంకనంలో ఎలాంటి తప్పులు దొర్లకుండ జాగ్రత్తలు తీసుకున్నారు. ఇందుకోసం ప్రత్యేక అధికారులను కూడా నియమించింది. ఒకటికి రెండుసార్లు పరిశీలించిన తర్వాత ఫలితాలను అప్‌లోడ్ చేశారు. మార్కుల నమోదుతో పాటు ఎలాంటి సాంకేతికపరమైన ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. జవాబు పత్రాలను మూడేసి సార్లు పరిశీలించడంతో పాటు కోడింగ్, డీకోడింగ్ ప్రక్రియ పూర్తిచేశారు. తాజాగా ఫలితాలను విడుదల చేశారు.

ఏప్రిల్ 30న టెన్త్ ఫలితాలు..

ఏపీలో ఇప్పటికే ఇంటర్, టెన్త్ ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 16న ఇంటర్ ఫలితాలను, ఏప్రిల్ 21న పదోతరగతి ఫలితాలను అధికారులు వెల్లడించారు. కాగా తెలంగాణలో ఏప్రిల్ 24 ఇంటర్ ఫలితాలను వెల్లడించగా.. ఏప్రిల్ 30న పదోతరగతి ఫలితాలను వెల్లడించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణలో పదోతరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకూ జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తవడంతో.. మరోసారి పరిశీలించి ఫలితాలను అప్‌లోడ్ చేస్తున్నారు. ఏప్రిల్ 30న ఫలితాల వెల్లడికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

దుమ్మురేపుతున్న అమ్మాయిలు

ఈసారి కూడా ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలదే పైచేయి. ఫస్ట్ ఇయర్‌లో అమ్మాయిలు 68.95 శాతం, అబ్బాయిలు 51.05 శాతం ఉత్తీర్ణత పొందారు. సెకండ్ ఇయర్‌లో అమ్మాయిలు 72.53 శాతం, అబ్బాయిలు 56.01 శాతం ఉత్తీర్ణత పొందారు. జిల్లా వారిగా చూస్తే ఇంటర్ ఫస్ట్ ఈయర్ ఫలితాల్లో 71.7 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. 71.58 శాతంతో మేడ్చల్ రెండో స్థానంలో నిలిచింది. సెకండ్ ఇయర్ ఫలితాల్లో 82.95 శాతంతో మొదటి స్థానంలో ములుగు జిల్లా నిలిచింది. 79.31 శాతంలో మేడ్చల్ జిల్లా రెండో స్థానంలో నిలిచింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో కామారెడ్డి చివరి స్థానంలో నిలిచింది. సెకండ్ ఇయర్‌లో 44.29% తో కామారెడ్డి చివరి స్థానంలో నిలిచింది.విద్యార్థులు మార్క్స్ మెమోలు ఈ రోజు సాయంత్రం 5 గంటల నుండి అన్ లైన్ లో మార్కులు డౌన్లోడ్ చేసుకోవచ్చని విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం తెలిపారు. కాగా ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో ఇంటర్ ఫస్ట్ ఈయర్ లో 60.01%, ఇంటర్ సెకండ్ ఈయర్ లో 64.16% ఉత్తీర్ణత నమోదైంది.

# మోదీ, కేసీఆర్ ఇద్దరూ తోడుదొంగలే

-మొదటి పేజీ తరువాయి

సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు. సికింద్రాబాద్‌లో దానం నాగేందర్ గెలిస్తే కేంద్రంలో మంచి పోజిషన్‌లో ఉంటారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాలో దానం నాగేందర్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్‌లో ఏ పార్టీ గెలిస్తే కేంద్రంలో ఆ పార్టీదే అధికారం అనే నానుడి ఉందన్నారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గెలుస్తుందని, కేంద్రంలో కూడా అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పాలనలో మతసామరస్యం వెల్లివిరిసిందని, బస్తీలు బాగుపడాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరారు. వరదల్లో ప్రజలు మునిగితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఏ సాయం చేయలేదని, కేంద్రం నుంచి కనీసం పైసా వరద సాయం చేయలేదని మండిపడ్డారు. హైదరాబాద్‌లో మెట్రో తెచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని, గ్రేటర్ హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి నీళ్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని ప్రశంసించారు.

బీజేపీ నేతలకు మతపిచ్చి పట్టుకుంది.

వరంగల్: తెలంగాణకు రెండో రాజధానిగా వరంగల్‌కు అన్ని అర్హతలున్నాయని రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్‌లో బుధవారం(ఏప్రిల్24) జరిగిన కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల ప్రచార సభలో రేవంత్ మాట్లాడారు. పంద్రాగస్టులోగా రూ. 2లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పారు.

మోదీ, కేసీఆర్ ఇద్దరూ తోడుదొంగలేనని, కేసీఆర్ రాష్ట్రాన్ని ఢిల్లీలో మోదీకి తాకట్టు పెట్టారని విమర్శించారు. 'మామా,



అల్లుళ్లు తోక తెగిన బల్లుల్లా ఎగురుతున్నారు. అసెంబ్లీలో మా కళ్లలో చూసే ధైర్యం లేక కేసీఆర్ పారిపోయాడు. కేసీఆర్ అసెంబ్లీకి రాడు. మాతో చర్చకు రమ్మంటే పారిపోతాడు. కేసీఆర్ చచ్చిన పాము. కాళేశ్వరం అద్భుతంగా కట్టి ఉంటే కేసీఆర్ నాతో చర్చకు రావాలి. ప్రాజెక్టు వద్దే చర్చకు రావాలి. బీఆర్ఎస్, బీజేపీ నాణానికి బొమ్మ బొరుసు. పార్లమెంట్ ఎన్నికల్లో మోదీని ఓడించాలి. బీజేపీ నేతలకు మతపిచ్చి పట్టుకుంది. మోదీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదో బీజేపీ నేతలు చెప్పాలి. వరంగల్‌లో ఆరూరి రమేష్‌కు ఓటేస్తే అనకొండై మీ భూములు మింగేస్తాడు. చేయి గుర్తుకు ఓటేసి కడియం కావ్యను గెలిపించాలి'అని రేవంత్ కోరారు.

**హరీష్ రావు కు రేవంత్ రెడ్డి సవాల్**

'రాష్ట్ర రై తాంగానికి మాట ఇస్తున్నాను.. గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ సాక్షి గా పంద్రాగస్టులోగా రూ. 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. 'రెండు లక్షల రుణమాఫీ మాఫీ చేసి తీరుతా.. ఈ వే దికగా నేను హరీష్‌రావుకు సవాల్ చేస్తున్నా.. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే మీ పార్టీ బిఆర్ఎస్ ను రద్దు చేసుకుంటావా.. ఈ సవాల్‌కు సిద్ధమా' అని అన్నారు. 'ముఖ్యమంత్రిగా నే ను మా ట ఇస్తే ఎలా ఉంటుందో పోయి మీ మామను అడుగు' అని రేవంత్‌రెడ్డి అ న్నారు. కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప గా మార్చారని, తమ ప్రభుత్వం వచ్చా క నాలుగు నెలల్లో రూ. 26 వేల కోట్ల వ డ్డీలు కట్టామనిఅన్నారు.'అసెంబ్లీకి రా.. నేను లెక్కలు చూపిస్తా అన్నారు. 'అసెంబ్లీకి రా.. నేను లెక్కలు చూపిస్తా అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో మీరు నాటిన మొక్క.. ఇవాళ మీ ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నాను' అని అన్నారు. కొడంగల్ నియోజకవర్గానికి పిసిసి అధ్యక్ష పదవి, ముఖ్యమంత్రి పదవి ఏకకాలంలో ఇచ్చిన ఘనత సోనియమ్మదని అన్నారు. చేయి చాచి అడిగే పరిస్థితి నుంచి ఇవాళ ఎవరికి ఏం కావాలో ఇచ్చే స్థాయికి కొడంగల్‌కు కాంగ్రెస్ అవకాశం ఇచ్చారని అన్నారు. 'మీరు కథానాయకులై నన్ను 33 వేల మెజార్టీతో గెలిపించారు' అని అన్నారు. కొడంగల్‌ను దొంగ దెబ్బ తీయాలని బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కుట్ర చేస్తున్నారని, ఈ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత కొడంగల్ ప్రజలపై ఉందని కార్యకర్తలకు సూచించారు. బిజెపి నేతలకు పిచ్చి ముదిరి మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని, వారి మాయలో పడవద్దని కార్యకర్తలకు సూచించారు.ఆనాడు నారాయణపేట ఎత్తిపోతల రాకుండా అడ్డుకున్నది డికె అరుణమ్మ కాదా అని ప్రశ్నించారు. అలాంటి డికె అరుణ ఇవాళ మిమ్మల్ని ఓట్లు అడగడానికి వస్తున్నారని, తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. లి-

# పార్లమెంట్ ఎన్నికల్లో బలం ఇస్తే.. కాంగ్రెస్ మెడలు వంచుతం

-మొదటి పేజీ తరువాయి


నేను ఒకటే కోరుతున్నా. 1956 నుంచి ఈ నాటి వరకు మనకు శత్రువే కాంగ్రెస్ పార్టీ. 56వ సంవత్సరంలో ఏపీలో కలిపి 58 సంవత్సరాలు అనేక రకాలుగా గోసపెట్టిందే కాంగ్రెస్ పార్టీ. మొన్న ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చింది. నోటికి మొక్కాలి అన్ని హామీలు ఇచ్చారు. 420 హామీలు ఇచ్చి.. సక్కగా ఉన్న తెలంగాణలో ఉడుముల్లా సొచ్చి మనకు అవస్థలు తెచ్చిపెడుతున్నారు. రైతుబంధు కావాలని రైతులు అడిగితే చెప్పుతోని కొడుతా అని ఒక మంత్రి మాట్లాడుతున్నడు. చెప్పులు మీకే లేవు రైతులకు కూడా ఉంటయ్, వాళ్ల చెప్పులు చాలా బందబస్తుగా ఉంటయ్ అని నేను చెప్పిన' అంటూ గుర్తు చేశారు కేసీఆర్.

దద్దమ్మలు సాగర్‌ను కేంద్రం చేతుల్లో పెట్టారు..

'బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో 18 పంటలకు ఏమాత్రం వెనుకాముందు కాకుండా బ్రహ్మాండంగా సాగర్ ఆయకట్టంతా నీళ్లిచ్చి బంగారు పంటలు పండించాం. ఇవాళ ఈ రోజు ఏమైంది? సాగర్‌లో నీళ్లు ఉండే.. ఇవ్వగలిగే అవకాశం ఉండే. ఈ దద్దమ్మలకు దమ్ములేక.. ప్రాజెక్టును తీసుకుపోయి కేఆర్ఎంబీ చేతులో పెట్టి పంటలన్నీ ఎండబెట్టారు. తెలంగాణ వచ్చిన తర్వాత పంటలు ఎండినయంటే ఇదే మొదటిసారి. రైతుబంధులో ధగా.. రైతుబీమా ఉంటదో ఊడుతదో తెలియ దు. బ్రహ్మాండంగా కేసీఆర్ ఉన్నన్ని రోజులు రెప్పపాటు పోని కరెంటు కటుక బంద్‌చేసినట్లే మాయమైంది. ఎక్కడికి పోయిం ది కరెంటు ? ఏమైంది కరెంటుకు ? వీళ్లు కొత్తగా గడ్డపారలు పట్టి తవ్వి పని చేయాల్సిన అవసరం లేకున్నా కేసీఆర్ తొమ్మిదేళ్లు ఇచ్చిన కరెంటును కూడా నడిపించలేని అసమ ర్థులు రాజ్యమేలుతున్నరు. కరెంటు ఎందుకు ఆగమవుతుంది' అంటూ రేవంత్ సర్కారును కేసీఆర్ ప్రశ్నించారు.

**ప్రజలను ఎందుకు బాధపెడుతున్నరు ?**

'ప్రజలను ఎందుకు బాధలుపెడుతున్నరు? మిగులు కరెంటు ఉండే పద్ధతిలో మేం చేశాం. ఆ మాత్రం మీకు చేయచేతనైతలేదా? సరఫరా జరిగిన కరెంటును అలాగే ఇవ్వచ్చు కదా? ఎందుకు ఇవ్వలేకపోతున్నారు ? మిషన్ భగీరథతో మంచినీళ్లు తెచ్చి అర్బన్ ఏరియాలో.. మున్సిపల్ ఏరియాలో అన్నివర్గాల పేదలకు దొరకాలని ఒక్కరూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చాం. ప్రతి ఇంట్లో నల్లా బిగించి ప్రతి ఇంటికీ నల్లా నీరందించాం. ఇవాళ మిషన్ భగీరథ ఎందుకు



నడుపలేకపోతున్నరు. మీ తెలివితక్కువ తనం ఏందీ? దయచేసి ప్రజలు ఆలోచించాలి. ఆ నాడు నీళ్లకోసమే గోస. నాలుగైదు నెలలకే.. కేసీఆర్ పక్కకు జరుగంగనే ఎందుకు మాయమై పోయినయ్ ? ఎందుకు బాధపడుతున్నరు ? సమాధానం చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

కేసీఆర్‌ను తిట్టాలి పబ్బం గడుపుకోవాలి..

'ఈ జిల్లాలో ఉన్న మంత్రులు కేసీఆర్‌ను తిట్టడం ఒకటే పని. కేసీఆర్‌ను తిట్టాలి పబ్బం గడుపుకోవాలి తప్పా.. పంటలు ఎండబెట్టారు.. రైతుబంధు ఎగొట్టారు.. రైతుబంధు ఐదెకరాలు అని మాట్లాడుతున్నారు. ఏం పోయింది మీ అబ్బసొత్తా ? ఇచ్చేందుకు మీకు ఏం బాధైంది. ప్రభుత్వం సహాయం లేకుండా ప్రపంచంలో ఎక్కడా రైతులు వ్యవసాయం చేయడం లేదు. దాన్ని గమనించే భారతదేశంలో తొలిసారిగా రైతులకు అండగా ఉండాలని, అప్పులు తీరాలని బడ్జెట్ నుంచి రూ. 15వేలు-రూ. 16వేలకోట్లు పెట్టి రైతుబంధు ఇచ్చాం. నేను వస్తుంటే ఆర్జాలబావి దగ్గర బస్సును రైతులు ఆపారు. సార్ 20 రోజులైంది ధాన్యం తెచ్చి ధాన్యం కొనడం లేదని చెప్పారు. ఎందుకు వస్తుంది ఈ పరిస్థితి ? బీఆర్ఎస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు ఇదే నరేంద్ర మోదీ వడ్లు కొన అని మొండి కేస్తే.. ముఖ్యమంత్రితో సహా తెలంగాణ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఢిల్లీలో ధర్నా చేసి.. నరేంద్ర మోదీ మెడలు వంచి.. మా తెలంగాణ పండిస్తున్నది. న్యాయంగా కొనాలి అని చెప్పి కొనుగోలు చేసేలా చేశాం. మద్దతు ధర రూపాయి తగ్గకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతుల అకౌంట్లలో వేశాం' అన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బలం ఇస్తే.. కాంగ్రెస్ మెడలు వంచుతం : కేసీఆర్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి బలం ఇస్తేనే.. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వచ్చి హామీలను అమలు చేయిస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బస్‌యాత్రలో భాగంగా బుధవారం మిర్యాలగూడలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తమంటున్నరు. కేసీఆర్‌ను తీసుకుపోయి చర్లపల్లి జైలులో వేస్తమంటరు. జైళ్లకు.. తోకమట్టకు కేసీఆర్ భయపడుతడా? అట్ల భయపడితే తెలంగాణ వచ్చేదా? 15 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణను తెచ్చాం. ఈ రోజు నిన్ను జైలులో వేస్తాం. నీ పేగులు తీసి మెడలో వేసుకుంటం. నీ గుడ్లుపీకి గోళీలు ఆడుతం.. ఇదా ఓ ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషా. మిమ్మల్ని పండపెట్టి తొక్కుతం ఇదే భాషనా ? ఓ ముఖ్యమంత్రి నుంచి ఆశించేది ఇదేనా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇదేనా ముఖ్యమంత్రి మాట్లాడే భాషా..**

'15 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ సాధించిన వ్యక్తి.. 10 సంవత్సరాలు తెలంగాణను ప్రజలను కులం, మతం, వర్గమనే బేధం లేకుండా అన్నివర్గాల ప్రజలను బ్రహ్మాండంగా చేసిన వ్యక్తిని పట్టుకొని.. నీ గుడ్లు పీకుతా.. నీ పేగులు మెడలో వేసుకుంటా. నిన్ను జైలులో వేస్తా ఇదా మాట్లాడాల్సిన భాషా. ప్రజలు ఆలోచన చేయాలి. అన్నీ అబద్ధాలు చెబుతూ, శ్వేతపత్రాలు విడుదల చేసి.. బోగస్ మాటలు చెబుతూ.. ఇచ్చిన హామీలను ఎగవెట్టి.. ఆరు హామీలకు పంగనామం పెట్టి.. ఈ రోజులు చేతులు ఎత్తేసి అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నరు. ఎంత మంచిగ నీరు వస్తుండే నాగార్జున సాగర్‌లో. ఎంత బ్రహ్మాండంగా పండుతుండే. మాకు చాలా సంతోషంగా ఉంటుండే. 18 పంటలు పండించాం సాగర్ కింద. చివరి భూములకు కూడా నీళ్లు ఇచ్చాం. కృష్ణలో నీళ్లు తక్కువైనా కాళేశ్వరం నీళ్లు తెచ్చి.. మూసీ నదిలో వేసి.. ఉదయసముద్రానికి తీసుకువచ్చి.. పెద్దదేవులపల్లి రిజర్వాయర్‌కి కలపాలి.. శాశ్వతంగా ఈ ప్రాంత ప్రజలకు కరువు ఉండకూడదని ప్రణాళికలు రూపొందించాం. కానీ, ఇవాళ అన్నీ బంద్.

కేసీఆర్ ఆనవాళ్లు తీసేస్తామంటున్నరు..

'కేసీఆర్ ఆనవాళ్లు తీసేస్తాం అంటున్నరు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పుణ్యమా అని మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చింది. ఆయనను గౌరవించాలని.. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల ఎత్తులో హిమాలయమంత అంబేద్కర్ విగ్రహం హైదరాబాద్‌లో పెడితే.. మొన్న జయంతి రోజున ముఖ్యమంత్రి.. మంత్రులు ఎవరూ పోలేదు. ఆ మహనీయుడికి ఒక్క దండ వేయలేదు. గేట్లకు తాళం వేశారు. వేరే రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలు దిక్కుమాలిన ప్రభుత్వం అంటూ తిట్టుకుంటూ వెళ్లారు. ఇవన్నీ అడ్డగోలు మాటలు.. నిందలు.. అవనసరమైన కథలు చెబుతున్నరు తప్ప న్యాయం చేసే పరిస్థితి లేదు. ఇవాళ ప్రజలకు, కాంగ్రెస్‌కు పంచాయితీ పడ్డది. ప్రజల పక్షాన గట్టిగా కొట్లాడేటటువంటి పంచాయితీ పెద్ద కావాలి. ఆ పంచాయితీ పెద్ద ఎవరు కేసీఆరేనా? బీఆర్ఎస్ పార్టీయేనా? నిన్ననే అన్ని విషయాలు చెప్పాను. తప్పకుండా మళ్లీ మన రాజ్యమే వస్తది. అందులో అనుమానం లేదు. ఎవడూ ఆపలేడు. బ్రహ్మాండంగా తెలంగాణ.. మనం కలగన్న బంగారు తెలంగాణ అయ్యేదాక మనం అద్భుతంగా తీసుకుపోవాలి' అన్నారు.

**ఈ ప్రేమను జీవితాంతం మరిచిపోలేను..**


'పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బలం ఇస్తే.. అది తెలంగాణ ప్రజల బలం అవుతుంది. తెలంగాణ ప్రజల శక్తి అవుతుంది. మీ తరఫున ప్రభుత్వం మెడలు వంచగలుగుతం. ఇవాళ మీరు చూపించిన ప్రేమ, పలికిన స్వాగతం నా జన్మలో మరిచిపోను. ఇంత అద్భుతంగా ఏర్పాట్లు చేసినందుకు సంతోషం. కానీ, మే 13వ తేదీ వరకు ఇదే ఉత్సాహం కొనసాగించి పార్లమెంట్ ఎన్నికల్లో కృష్ణారెడ్డికి ఓటు వేసి గెలిపించాలి. పది పన్నెండు ఎంపీలు గెలిస్తే తెలంగాణలో భూమి ఆకాశం ఒకటి చేసినంత పోరాటం చేస్తానని మనవి చేస్తున్నా. మీరు ఇచ్చే బలంతోనే కేసీఆర్, బీఆర్ఎస్ పోరాటం చేయగలుగుతుంది. న్యాయం చేయగలగుతరు. న్యాయం చేయగలుగుతరు. ఈ కాంగ్రెస్ మెడలు వంచగలుగుతరు. రైతులకు న్యాయం జరుగుతుంది. కరెంటు సక్కగ వస్తది. కాబట్టి దయచేసి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణారెడ్డి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అందరినీ కోరుతున్నా'నన్నారు./

## సంపాదకీయం

# మలేరియా నిర్మించలేమా!

ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు 2007 నుంచి 25 ఏప్రిల్ రోజున 'ప్రపంచ మలేరియా దినం' నిర్వహించుట ఆనవాయితీగా వస్తున్నది. 2000 సంవత్సరం నుంచి మలేరియా నిర్మూలన, రోగ నిర్ధారణ, వైద్యరంగాల్లో ప్రపంచ దేశాలు గుణాత్మక ఫలితాలను సాధించి పిల్లలతో పాటు పెద్దలను మలేరియా నుంచి కాపాడటం జరుగుతోంది. ప్రతి ఏట ప్రపంచవ్యాప్తంగా 106 దేశాల్లో 3.3 బిలియన్ల మలేరియా అంచున ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. 2021లో విశ్వవ్యాప్తంగా 6.27 లక్షల మలేరియా కారణ మరణాలు జరుగుతుండడం విచారకరం. గత రెండు దశాబ్దాలుగా 7 మిలియన్ల ప్రజలను మలేరియా నుంచి కాపాడటం, ఒక బిలియన్ జనులకు మలేరియా సోకకుండా జాగ్రత్తలు చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రపంచ మలేరియా దినం -2024 నినాదంగా 'మలేరియా నిర్మూలనలో ప్రపంచవ్యాప్తంగా సమానంగా మార్పు దిశగా వేగవంతమైన అడుగులు' అనే అంశాన్ని తీసుకొని సామాన్యులకు అవగాహన కల్పిస్తున్నారు. రాబోయే రోజుల్లో దాదాపు అన్ని ప్రపంచ దేశాలు 'జీరో మలేరియా' దేశాలుగా రూపాంతరం చెందే దిశలో అడుగులు వేయడం సంతోషదాయకం. ప్లాస్మోడియం పరాన్నజీవి వల్ల సంక్రమించే మలేరియా ప్రాణాంతకమైన వ్యాధిగా గుర్తించబడింది. ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల మానవులకు సోకే మలేరియా వల్ల అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి అధిక జనాభా కలిగిన దేశాల్లో ప్రమాదకరంగా మారడం విచారకరం. విశ్వవ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి ఏటా 229 మిలియన్ల ప్రజలు కొత్తగా మలేరియా బారిన పడుతున్నారని 'ప్రపంచ మలేరియా నివేదిక-2020' తేల్చింది. 2019లో 4.09 లక్షల మలేరియా మరణాలను ప్రపంచవ్యాప్తంగా గమనించారు. ప్రపంచ మలేరియా నివేదిక ప్రకారం 2021 ప్రకారం ప్రపంచ మలేరియా కేసుల్లో 95 శాతం ఆఫ్రికా దేశాల్లోనే బయట పడటమే కాకుండా 96 శాతం మరణాలు రికార్డు కావడం జరిగింది. ప్రపంచ దేశాలు మలేరియా నిర్మూలనకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని, కొన్ని దేశాలు 'మలేరియా రహిత దేశాలు'గా ప్రకటించబడ్డాయని ఐక్యరాజ్యసమితి అభినందన పూర్వకంగా హర్షాన్ని వ్యక్తం చేసింది. వరుసగా 3 ఏండ్ల పాటు మలేరియా కేసులు నమోదుకాని దేశాలను 'మలేరియా రహిత దేశాలు'గా ఐరాస ప్రకటిస్తున్నది. 2007లో యూఏఈ, 2016లో శ్రీలంక లాంటి 9 దేశాలు, నేడు 43 దేశాలను ఐరాస జీరో మలేరియా దేశాలుగా ప్రకటించింది. 2025 నాటికి మరి కొన్ని దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు పటిష్టమైన కార్యాచరణ అమలు పరుస్తున్నాయి. 2019లో మలేరియా కేసులు బయట పడుతున్న 87 దేశాల్లో 46 దేశాలు 10 వేల కన్న తక్కువ కేసులను నమోదు చేశాయని, 2000లో 26 దేశాలు మాత్రమే ఉన్నాయని ఐరాస గుర్తు చేసింది. 2020 నాటికి మరో 24 దేశాలు గత 3 ఏండ్లుగా మలేరియా కేసులు నమోదు కాలేదని, వీటిలో 11 దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరాయని వివరించింది. చైనా, ఇరాన్, మలేషియా లాంటి మరో 8 దేశాలు 2020 నాటికి 'జీరో మలేరియా' దేశాలుగా గుర్తించబడినవి. భూటాన్, కోస్టారికా, నేపాల్లు ఏడాదికి 100 లోపు కేసుల నమోదుతో మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయి. 1947లో భారత్ జనాభా 330 మిలియన్లు ఉండగా, అందులో ప్రతి ఏటా 75 మిలియన్ల ప్రజలకు మలేరియా సోకడం జరిగింది. ప్రపంచ మలేరియా కేసుల్లో 3 శాతం వరకు భారత్‌లో నమోదు అవుతున్నాయి. 1994లో కేసుల సంఖ్య 2.51 మిలియన్, మరణాలు 0.99 మిలియన్ గుర్తించారు. 2019లో 2.86 లక్షల కేసులు నమోదు కాగా, అక్టోబర్-2020 వరకు 1.57 లక్షల మలేరియా కేసులు నమోదైనాయి. 2000లో 29,500 మరణాలు నమోదు కాగా 2019లో మలేరియా మరణాల సంఖ్య గణనీయంగా పడిపోయి 7,700 లకు చేరడం శుభ పరిణామంగా గుర్తించారు. ఇండియాలో మలేరియా లాంటి 'వాహక జీవి ద్వారా కలిగే వ్యాధి (వెక్టర్ బార్న్ డిసీజెస్)' జాబితాలో డెంగ్యూ, ఫైలేరియాసిస్, కాలా-అజర్, జపనీస్ ఎన్సిఫలైటిస్, చికెన్ గున్యా లాంటి ప్రమాదకర రోగాలు దేశ వైద్యరంగానికి సవాళు గా నిలిచాయి. ఐరాస రూపొందించిన 'ప్రపంచ మలేరియా నివేదిక-2020' గణాంకాల ప్రకారం ఇండియాలో మలేరియా నివారణ చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తేల్చింది. 2018 గణాంకాలతో పోల్చితే 2019లో మలేరియా కేసులు 21.3 శాతం, మరణాలు 20 శాతం తగ్గాయని తెలుస్తున్నది. ఇండియాలో 2000-19 మధ్య రెండు దశాబ్దాల కాలంలో మలేరియా కేసులు 83.34 శాతం, మరణాలు 92 శాతం తగ్గడంతో 'మిలినియమ్ డెవలప్‌మెంట్ గోల్స్ - 6' సాధించటంలో సఫలమైనట్లు గమనించారు. మన దేశంలో పశ్చిమ బెంగాల్, ఝూర?ండ్, ఛత్తీస్‌గఢ్, యంపీల్లో అధిక మలేరియా కేసులను గమనించి, 'హై బర్డన్ టు హై ఇంపాక్ట్' ప్రణాళికలను అమలుపరిచారు. 2027 నాటికి ఇండియాను 'మలేరియా రహిత దేశం'గా ప్రకటించడానికి అనేక పటిష్ట కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపట్టడం జరుగుతోంది. మలేరియాకు కారణమైన దోమ కాటును నివారించడం ప్రథమ కర్తవ్యంగా బావించాలి. దోమ కాటు నివారణకు దోమ తెరలు, దోమలను వికర్షించే క్రీమ్‌లు/ద్రవాలు/కాయిల్స్/మ్యాట్స్ వాడటం, శరీర అవయవాలు కప్పుకునేలా దుస్తువులు ధరించడం, డోర్‌లకు నెట్స్ అమర్చుకోవడం లాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మురికి నీటి నిల్వలు లేకుండా స్వచ్ఛ భారత్ నిర్వహించడం లాంటివి మలేరియా నిర్మూలనకు దోహదపడతాయి. మలేరియా నివారించదగిన వ్యాధి. సరైన అవగాహనతో అడ్డుకట్ట వేయడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. మలేరియా సోకినా భయపడకుండా అందుబాటులో ఉన్న సరైన చికిత్సతో సకాలంలో వైద్య సలహాలు తీసుకుంటే ప్రాణాపాయం తప్పుతుంది. కరోనా విపత్తు విజృంభనతో మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సి రావచ్చని మరువరాదు. దశాబ్దాలుగా మానవాళిని పట్టి పీడిస్తున్న భయంకర మలేరియా వ్యాధిని కట్టడి చేయడానికి అంతర్జాతీయ సమాజం నడుం బిగించడం సంతోషదాయకం. మలేరియా నివారణకు వివిధ దేశాలు వివిధ రకాలైన కార్యాచరణలను అమలు పరచడంలో సఫలీకృతం కావడం గమనిస్తున్నాం. మలేరియా కట్టడికి ప్రభుత్వాల రాజకీయ నిర్ణయాలు ప్రధానమైనవిగా గుర్తించారు. మలేరియాను సమర్ధవంతంగా కట్టడి చేయడానికి దోమల నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, వ్యాధి నిర్ధారణ మరియు సరైన చికిత్సల పట్ల ప్రభుత్వాలు సకారాత్మక చర్యలు తీసుకోవడంతో పాటుగా అవసర నిధుల కేటాయింపు సమయానుకూలంగా జరగాలి. మలేరియాకు చికిత్స కన్న నివారణే సులభమని గమనిస్తూ, మలేరియా రహిత భారతదేశ నిర్మాణంలో మనందరం చేయి చేయి కలిపి ఆరోగ్య భారతాన్ని సుసాధ్యం చేద్దాం.

# రేడియో ఆవిష్కర్త మార్కోనీ



గుగ్లి ఎల్మో జియోవన్ని మారియా మార్కోనీ (1874 ఏప్రిల్ 25 - 1937 జూలై 20) ఇటాలియన్ ఆవిష్కర్త, ఎలక్ట్రికల్ ఇంజనీర్. అతను సుదూర ప్రాంతాలకు రేడియో ప్రసారాలు పంపుటకు, రేడియో టెలిగ్రాఫ్ వ్యవస్థను అభివృద్ధి చేయుటలో పితామహుడుగా గుర్తింపు పొందాడు. అతను రేడియో యొక్క ఆవిష్కర్త. 1909 లో కార్ల్ ఫెర్డినాండ్ బ్రాన్ తో కలసి వైర్‌లెస్ టెలిగ్రాఫీ అనే అంశంపై భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి తీసుకున్నాడు. 1897 లో బ్రిటన్ లో వైర్‌లెస్ టెలిగ్రాఫ్, సిగ్నల్ కంపెనీకి వ్యవస్థాపకునిగా ఉన్నాడు. అతను ఇతర భౌతిక శాస్త్రవేత్తల ప్రయోగాలను ఆధారంగా చేసుకొని రేడియో అనే కొత్త ఆవిష్కరణ చేసి వ్యాపార రంగంలో ఘనమైన విజయాన్ని సాధించాడు. రేడియో అనేది విద్య స్థాయి, సామాజిక, ఆర్థిక స్థితి, లింగం వయస్సుతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి చేరే మాస్ మీడియా. కాంతి వేగ పౌనఃపున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్ చేయటం ద్వారా తీగల ఆధారము లేకుండా గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేయు ప్రక్రియను దూర శ్రవణ ప్రక్రియ అంటారు. ఇలాంటి ప్రసారాలను వినటానికి ఉపయోగించే సాధనాన్ని రేడియో అంటారు. సమాచారాల చేర వేత కోసం గతంలో చాలామంది చేసిన ప్రయోగాలన్నీ మార్కోనీ పరిశోధనలకు దోహద పడ్డాయి. మార్కోని 1874 ఏప్రిల్ 25 లో ఇటలీ దేశంలోని బొలొగ్నాలో అన్నీ జేమ్సన్, గుసెప్ మార్కోనీ దంపతులకు జన్మించాడు. విద్యార్థి దశలో మార్కోనీ పరిశోధనల పట్ల మక్కువ చూపించేవాడు. తన తల్లిదండ్రులచే నియమించబడిన ప్రైవేట్ ఉపాధ్యాయుల నుండి ఇంట్లో రసాయనశాస్త్రం, గణితం, భౌతిక శాస్త్రాలను నేర్చుకున్నాడు. లివోర్నోలోని ఉన్నత పాఠశాల భౌతిక ఉపాధ్యాయుడు ప్రొఫెసర్ విన్సెంజో రోసా 17 ఏళ్ల మార్కోనీకి భౌతిక దృగ్విషయాల ప్రాథమిక విషయాలను, అలాగే విద్యుత్తుపై కొత్త సిద్ధాంతాలను నేర్పించాడు. 18 యేళ్ళ వయస్సులో అతను తిగిరి బోలోగ్నాకు తిరిగి వచ్చాడు. 1890 ల ప్రారంభంలో, అతను "వైర్‌లెస్ టెలిగ్రాఫీ" అనే ఆలోచనపై పనిచేయడం ప్రారంభించాడు, అంటే ఎలక్ట్రిక్ టెలిగ్రాఫ్ ఉపయోగించిన వైర్లను కనెక్ట్ చేయకుండా టెలిగ్రాఫ్ సందేశాలను ప్రసారం చేయడం. బోలోనా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రీగ్ అధ్వర్యంలో ఇరవయ్యేళ్ళ యువకుడు మార్కోనీ కొన్ని నెలల పాటు కృషి చేశాడు. తల్లిదండ్రులతో బాటు నివసిస్తున్న తన ఇంటి పై అంతస్తు లోనే అతని ప్రయోగశాల ఉండేది. 1888 లో, విద్యుదయస్కాంత వికిరణాన్ని ఉత్పత్తి చేయగలవచ్చునని, గుర్తించగలమని నిరూపించాడు. ఒకరోజు అర్థరాత్రి సమయంలో తల్లిని నిద్రలేపి ఓ తమాషా చూపిస్తానని పైకి తీసుకెళ్ళాడు. ఒకచోట మోర్స్ కీ 12 అడుగుల దూరంలో ఎలక్ట్రిక్ బెల్ ని అమర్చాడు. కీని నొక్కినప్పుడల్లా గంట మోగడం ప్రారంభించింది. మధ్యలో తీగలు లేకపోయినా గంట మోగటం ఆశ్చర్య పరిచింది. వైర్ లెస్ విధానం ద్వారా తొలి సంకేతాన్ని ప్రసారం చేసిన ఈ ప్రయోగం గొప్ప చారిత్రాత్మక సంఘటన అని చాలాకాలం తరువాత మార్కోనీ తల్లి గ్రహించ గలిగింది. మార్కొనీ క్రమంగా సంకేతాలు వెళ్ళగలిగే దూరాన్ని పెంచుతూ పోయాడు. ఓ చిన్న గుట్ట ఆవలిపైపు దాకా సంకేతాలు వెళ్ళగలిగాయి. సంకేతం ఆవలి వైపున చేరగానే దాన్ని గుర్తించానని తెలియ జేయడానికి గాను ఆయన తమ్ముడు గుట్టపై నిలబడి నాట్యం చేసేవాడు. క్రమంగా సంకేతాలను ఎక్కువ దూరం ప్రసరించేలా చేయడంలో మార్కోనీ కృతకృత్యు డయ్యాడు. 1898 వేసవిలో సముద్ర మధ్యంలో జరిగిన పడవ పందేల గురించి ఎప్పటికప్పుడు వార్తలు పంపడానికి డబ్లిన్ వార్తా పత్రిక మార్కోనీని నియమించింది. ఆయన సముద్ర తీరంలో గ్రాహకాన్ని అమర్చి, వైర్ లెస్ ప్రసారిణిని ఓ పడవలో ఉంచుకొని బయలు దేరాడు. వార్తలను వైర్ లెస్ ద్వారా సముద్ర తీరానికి పంపితే, అక్కడి నుంచి వార్తా పత్రిక కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా చేర వేశారు. వైర్ లెస్ ద్వారా పంపబడిన మొట్టమొదటి పత్రికా వార్త ఇదే.

వేల్స్ రాకుమారుడు ఒకసారి విహార నౌకలో వెడుతూ వైట్ దీవుల కావల జబ్బు పడ్డాడు. కుమారుని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు తెలుసు కోవాలని విక్టోరియా రాణి సంకల్పించింది. వెంటనే మార్కోనీని అభ్యర్థించగా అతడు వైర్ లెస్ పరికరాలను నెలకొల్పి, 16 రోజుల పాటు నిర్విరామంగా వార్తలను చేరవేసే ఏర్పాటు చేశాడు. మొత్తం 150 టెలిగ్రాంలు అటూ, యిటూ ప్రసారం చేయబడ్డాయి. 1909 లో రెండు పడవలు సముద్ర మద్యంలో ఢీ కొన్నాయి. వైర్ లెస్ ద్వారా తీరానికి సమాచారం వెంటనే అందించక పోయి ఉంటే 1700 మంది ప్రయాణీకులు మునిగిపోయే వారు. 1912 ఏప్రిల్ లో టైటానిక్ అనే ఓడ సముద్ర మద్యంలో ఓ మంచు కొండను ఢీకొంది. ఓడ మునిగి పోతుండగా అక్కడి ఆపరేటర్ వైర్ లెస్ ద్వారా ూూూ సంకేతాలను అనేక సార్లు పంపించాడు. ఫలితంగా 700 మందిని రక్షించటానికి వీలైంది. 1907 లో బ్రిటిష్ నావికాదళానికి చెందిన ఓడలు ప్రపంచ పర్యటన చేస్తున్న సందర్భంగా జాతీయ గీతం వాద్యాలాపనను ఒక ఓడ నుండి మరో ఓడకి ప్రసారం చేసుకో గలిగారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో సముద్ర తీరం నుంచి 30 మైళ్ల దూరంలో ఉండే యుద్ధనౌకకు వైర్ లెస్ ద్వారా మార్కోనీ సందేశం పంపించ గలిగాడు.

మార్కోనీ రేడియో ప్రసారానికి సంబంధించిన పరిశోధనల్ని అవిశ్రాంతంగా కొనసాగించాడు. లిస్బన్ వద్ద సముద్ర తీరంలో వైర్ లెస్ పరికరాల్ని అమర్చి 300 మైళ్ళ దూరం దాకా సంభాషణల్ని ప్రసారం చేయగలిగాడు. కొన్ని నెలల లోపే ప్రపంచంలో కెల్లా తొలి ప్రసార కేంద్రం (%ఎతీఝ౦ ఝర్అఅస్త్ర ర్ఫఅశీఅ%) పిట్స్ బర్గ్ లో స్థాపించ బడింది. అమెరికా అధ్యక్షుడిగా హార్డింగ్ ఎన్నికయ్యాడన్న వార్తను తొలి ప్రసారంలో ప్రకటించటంతో 1920 నవంబరు 2 వ తేదీన కార్యక్రమాలు ప్రారంభ మైనాయి. 1922 మే నెలలో 100 వాట్ల సామర్థ్యం గల రేడియో ప్రసార కేంద్రాన్ని లండనులో స్థాపించారు. 1922 నవంబరులో బ్రిటనులో ప్రసార హక్కులు గల ఏకైక సంస్థ బి.బి. సి. నవంబరు 14 నుంచి లండను కేంద్రం రోజువారీ ప్రసారాలు ప్రారంభించింది. అమెరికా బెల్ టెలిఫోన్ ప్రయోగ శాలల్లో పనిచేసే పరిశోధక బృందం తొలి ట్రాన్సిస్టర్ 1948 లో తయారు చేసింది. బాంబే ప్రెసిడెన్సీ రేడియో క్లబ్, ఇతర రేడియో క్లబ్‌ల కార్యక్రమాలతో బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది: 1927 జూలై 23 న ప్రారంభమైన బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభమైంది. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది.

# సకల కళానిధి టంగుటూరి

భానుమతి వలెనే టంగుటూరి సూర్యకుమారి కూడా బహుముఖ ప్రజ్ఞావంతురాలు. ఆమె నాట్యకారిణి, నటి, గాయని మాత్రమే కాదు మంచి వక్తగా కూడా గుర్తింపు తెచ్చుకుంది, తెలుగు పాటని, తెలుగు భాషని, భారతీయ నృత్యాలను స్వదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ప్రాచుర్యం పొందడానికి ఆవిడ చేసిన కృషి అపూర్వం. అనన్య సామాన్యం. ప్రాచ్య, పాశ్చాత్య నృత్య, సంగీతాలకు మధ్య సుహృద్భావ సేతువుగా అంతర్జాతీయ కీర్తినందిన మధురగాయని ఆమె. టంగుటూరి సూర్యకుమారి (నవంబర్ 13, 1925 - ఏప్రిల్ 25, 2005) అలనాటి తెలుగు సినిమా నటి, ప్రసిద్ధ గాయకురాలు. ఆమె నవంబర్13,1925లో రాజమండ్రిలో జన్మించారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు తమ్ముడు టంగుటూరి శ్రీరాములు కూతురు. మూడో ఏటనుంచే పాటలుపాడేది. 1937లో మద్రాసు చేరుకుని, పన్నెండు, పదమూడేళ్ళ ప్రాయంలోనే సినీరంగ ప్రవేశము చేసి, 'రైతుబిడ్డ' సినిమాలో నటించింది. 1952లో ఆమె తొలి మద్రాసు అందాల సుందరి (మిస్ మద్రాసు)గా ఎంపికైంది. సూర్యకుమారి రూపం, కంఠస్వరం రెండూ బాగా ఉండడంచేత, అప్పటికే పెదనాన్న ప్రకాశం సభల్లో ప్రార్థన గీతాలు పాడుతూండడం చేత సినిమావారి పిలుపు వచ్చింది. సాంప్రదాయ నియమ, నిష్టలుగల కుటుంబం కావడం చేత కొంత వ్యతిరేకత ఎదురయ్యింది. సూర్యకుమారి కంఠం, రంగూ, రూపం ఆకర్షణీయంగా ఉన్నా, మామూలు అమ్మాయిల కంటే కొంచెం పొడవుగా ఉండటం చేత, సినిమా రంగంలో సమస్య ఎదురైంది. ఆనాటి సగటు హీరోలు ఆమె కంటే పొట్టిగా ఉండటం కారణం. అదీ కాక ఆమె బ్రాహ్మణ, పేరుపొందిన రాజకీయ కుటుంబం నుంచి రావటమే కాదు, ప్రేమ సన్నివేశాలలో హీరోయిన్ మీద హీరో చెయ్యి వెయ్యడం, ఇత్యాదివి ఒప్పుకొనేవారు కాదు. గొప్ప చాతుర్యం ఉండి కూడా ఆమె సినిమాల్లో సుస్థిరత పొందలేక పోయింది. అయినా సూర్యకుమారి సినిమాల్లోకి వచ్చి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ నాలుగు భాషల్లోనూ మొత్తం ఇరవై ఆరు సినిమాల్లో నటించింది. విప్రనారాయణ' ఆమె తొలిచిత్రం. అదృష్టం, జయప్రద దేవత, చంద్రహాసన, దీనబంధు. భక్తపోతన, భాగ్యలక్ష్మి, కృష్ణప్రేమ, గీతాంజలి, అదృష్టదీపుడు, మరదలి పెళ్లి, భక్త రామదాసు తదితర తెలుగు చిత్రాల్లో ఉడన్', 'ఖటోలా' తదితర హిందీ చిత్రాల్లో, 'కటకం', 'నేంసారనౌక మొదలైన తమిళ చిత్రాల్లో నటించింది. అలాగే కన్నడ చిత్రం భారతి'లో, ఆంగ్ల చిత్రం 'బాంటే వయిటి లోనూ నటించింది. సూర్యకుమారి, లండన్లో నాట్య ప్రదర్శనలు నిర్వహిస్తూ, కాళికాదేవిగా నాటకాల్లో నటించేది. లలిత గీతాలు యాభై, దేశభక్తిగీతాలు యాభై మొత్తం నూరు గ్రామఫోను రికార్డులు ఇచ్చింది. అలాగే ఒక యాభై దాకా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల సినిమాల్లో తన గొంతుతో పాడిన పాటల రికార్డులు ఉన్నాయి. నటన కంటే సూర్యకుమారి పాడిన దేశభక్తి గీతాలు, లలితగీతాలు, అష్టపదులు వంటివాటికి ఎక్కువ ప్రజాదరణ లభించడంచేత ఆమె పాట కచ్చేరీలు తరుచూ చేస్తూండేది. ఆంధ్రలోని చాలా ఊళ్ళలో లలిత సంగీత కచ్చేరీలు చేసింది. పేరు ప్రతిష్టలు, ప్రజాదరణ ఆమెకు తృప్తినివ్వలేదు. ఏదో ప్రత్యేక కృషి చెయ్యాలన్న తపన, మూడు నాలుగేళ్ళపాటు కరతాళ ధ్వనులకు, ప్రశంసలకు దూరంగా ఉండి, చదువుమీద దృష్టి కేంద్రీకరించి, ప్రైవేటుగా కేంబ్రిడ్జి సీనియర్ పరీక్ష వ్రాసి, ప్రథమశ్రేణిలో పాసైంది. పలు భాషా చిత్రాలలో నటించిన సూర్యకుమారి మంచి గాయకురాలు కూడా. స్వాతంత్ర్యోద్యమ సమయములో మా తెలుగు తల్లికి మల్లెపూదండ, దేశమును ప్రేమించుమన్నా మొదలైన అనేక దేశభక్తి గీతాలు పాడింది. ప్రకాశం పంతులు ఆమె కళాభిరుచిని బాగా ప్రోత్సహించి, శాస్త్రీయ సంగీతం నేర్పించాడు. ఆయన ఏ సభకు వెళ్ళినా ఆమెను తీసుకెళ్ళి జాతీయ గీతాలు పాడించేవాడు. 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్టావతరణ సభలో నెహ్రూ, రాజాజీ, ప్రకాశం ప్రభృతుల సమక్షంలో , వందే మాతరం, మా తెలుగు తల్లికి మల్లె పూదండ పాటలు ఆలపించి అందర్నీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. వీటితో పాటు 'స్వప్నజగతిలో ఛాయావీణ' మొదలైన లలిత గీతాలు, అడవి బాపిరాజు 'ప్రభువుగారికీ దణ్ణం పెట్టూ', 'రావోయి చిన్నవాడా' మొదలైన జానపద గీతాలు కూడా పాడుతుండేది. హెచ్.ఎం.వి. తదితర గ్రామఫోన్ కంపెనీలు ఈమె పాటలను రికార్డు చేశాయి.

ఆమె పాడిన పాటలు గ్రాంఫోన్ రికార్డులుగా వెలువడి విరివిగా అమ్ముడు పోయేవి. ప్రత్యేకంగా రాయించుకున్న పాటలు ఆమెతో పాడించి మరీ గ్రామఫోన్ రికార్డులుగా తీసుకురావడానికి అప్పటి గ్రాంఫోన్ కంపెనీ హెచ్.ఎం.వి. విశేష ఆసక్తి ప్రదర్శించేది, అలా ఆమె పాడిన పాటల్లో జాతీయ గీతాలు, భావగీతాలు, అష్టపదులు ఇలా చాలా రకాలు ఉన్నాయి. శంకరంబాడి సుందరాచారి రచించిన 'మా తెలుగుతల్లికి మల్లె పూదండ..' పాటని ఆమె పెదతండ్రి టంగుటూరి ప్రకాశం పంతులుతో వివిధ రాజకీయ సభల్లో పాడి ప్రాచుర్యం తెచ్చింది. ఆ సభల్లో వక్తగానూ ఆమెకు పేరుండేది. వెండి కంచాలలో వేడి బువ్వుందోయ్, పసిడి కంచాలలో పాల బువ్వుందోయ్, తిందాము రావోయ్ జాబిలి, ఆడుకుందాము రావోయ్ జాబిలీ' అంటూ నటిస్తూ పాడిన 'దేవత' చిత్రంలోని పాట, నారదుడుగా 'శ్రీకృష్ణ ప్రేమ'లో నటిస్తూ 'రేపే వస్తాడంట గోపాలుడు మాపే వస్తాడంట గోపాలుడు...' ఇలా చాలా పాటలు ప్రజాదరణ పొందాయి. 1958లో భారత చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధుల బృందంలో ఒక ప్రతినిధిగా అమెరికాను సందర్శించి, తన ఉపన్యాసాలతో ఆకట్టుకుంది. అలా వారితో ఏర్పడిన సంబంధాలు 1959లో కొలంబియా యూనివర్సిటీ ట్యూటర్ గా వెళ్లి, పాశ్చాత్య సంగీతం, పాశ్చాత్య నృత్యాల్లో శిక్షణ పొంది వచ్చింది.

సూర్యకుమారిఆరోజుల్లోనే హాలీవుడ్ కి వెళ్లి ప్రముఖ దర్శకుడు ఆల్ ఫ్రెడ్ హిచ్ కాక్ వద్ద పని చేసింది. ఇంగ్లండ్లో సిరపడి ప్రముఖ పెయింటర్ హెరాల్డ్ ఎల్విన్ ను వివాహం చేసుకుని ఇండియా పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' అనే సంగీత నాట్య పాఠశాలను నిర్వహించింది. ఇందులో భారతీయ పాశ్చాత్య కళలను, కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పరస్పర సదవగాహన పెంపొందించం ముఖ్య ఆశయం. 1968లో ఆమె కృషిని బ్రిటిషు రాణి గుర్తించింది. 1969లో గాంధీజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తూ సెయింట్ పాల్ కెథెడ్రల్ లో గానం చేసిన ప్రథమ భారతీయ వనిత ఆమె. నార్వే, స్వీడన్, హాలెండ్, స్పెయిన్, కెనడా, అమెరికా మొదలైన పలు దేశాలలో భారతీయ సంగీత శిక్షణాలయాలు నెలకొల్పి, వందలాది కళాకారులను తయారు చేసింది. అమెరికాలో బ్రాడ్వే థియేటరులో విశ్వకవి రవీంద్రుని 'కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో రాణి పాత్ర ధరించి, బ్రాడ్వే అవార్డు పొందిన మొదటి భారతీయ నటి. ఆ నాటకాన్ని న్యూయార్కులో ఎనిమిది నెలలపాటు ప్రదర్శించి, అటు తరువాత ఆఫ్రికాలో నాలుగు నెలలు పర్యటించింది. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసి 'ది కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంజర్' నాటకంలో నటించింది. ఆ నాటకానికి దేశ విదేశాలలో విశేష ఆదరణ లభించడమే కాకుండా విదేశీయుల అభిమానాన్ని కూడా చూర గొ నే అవకాశం కలిగింది. కొలంబియా యూనివర్సిటీలో, లండను యూనివర్సిటీ విద్యాసంస్థలలో, బ్లాక్ థియేటరులోను భారతీయ నృత్యకళ సంగీతంపై వర్క్ షాపులు నిర్వహించింది. 1975లో హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ ఆమె సేవలను గుర్తించి సత్కరించింది. 1979లో రాజ్యలక్ష్మి అవార్డుతో ఆమెను గౌరవించింది. ఆమె ఏప్రిల్ 25, 2005 న లండనులో మరణించింది.

# స్థానిక వార్తలు

## బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్'గా రాజా గౌడ్




**వాస్తవ నేస్తం,కోటగిరి:** పోతంగల్ మండల సుంకిని గ్రామనికి చెందిన మల్లెపూల రాజా గౌడ్ ను బీజేవైఎం బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ గా కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణతార, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజా గౌడ్ మాట్లాడుతూ... తన మీద ఎంతో నమ్మకంతో నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు లోక్సభ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన అన్నారు.

## కల్లూరు లో కుస్తీ పోటీలు



**వాస్తవ నేస్తం,కోటగిరి:** పోతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహించడం జరిగింది. సంప్రదాయం ప్రకారం ప్రతి యేటా గౌడ్స్ కులస్తుల అధ్వర్యంలో హనుమాన్ జయంతి అయినా మరుసటి రోజు నిర్వహిస్తారు. ఈ పోటీలో పాల్గొన్ని గెలుపొందిన వారికి నగదు బహుమతులు వంద రూపాయల నుండి ఐదువేల రూపాయల వరకు నగదు బహుమతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామగౌడ్, బాలానర్సగౌడ్,యాదగౌడ్,శేఖర్ గౌడ్,భూమగౌడ్,సాయగౌడ్, పండరిగౌడ్,సంజుగౌడ్ సాయికిరణ్ గౌడ్,మాజీ సర్పంచ్ లింగప్ప,ఎంపీటీసీ వెంకట్ రెడ్డి,చేనూర్ రాంరెడ్డి,శ్రవణ్,హన్మంత్ పటేల్,కాశినాథ్ పటేల్,రాకేష్,ప్రవీణ్,కందర్ సాయిలు గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన మంచిర్యాల మణికంఠ



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** బుధవారం వెలుబడిన ఇంటర్ ఫలితాల్లో అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలనికి చెందిన విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. మంచిర్యాల గోవర్ధన్, నందిని దంపతులకుమారుడు మణికంఠ ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో 470 మార్కులకు గాని 460 మార్కులు సాధించి సత్తా చాటా%శీ%డు. ఉత్తమ మార్కులతో ఎ గ్రేడ్ సాధించాడు. కెమిస్ట్రీ రెసోనెన్స్ కళాశాలలో విద్యార్థి మంచిర్యాల మణికంఠ కుటుంబ సభ్యులు కాలనీవాసులతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## మనస్థాపంతో విద్యార్థి ఆత్మహత్య



**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని అచలపూర్ గ్రామానికి చెందిన మైధం సాత్విక్ (18) అనే విద్యార్థి ఇంటర్మీడియట్లో పరీక్షల్లో ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాండూర్ ఎస్సై జగదీష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం అచలపూర్ గ్రామానికి చెందిన మైథం నారాయణ కుమారుడు మైథం సాత్విక్ బెల్లంపల్లి ప్రగతి జూనియర్ కళాశాలలో ఎం.పీ.సీ. ప్రథమ సంత్సరం చదువుతున్నాడు. బుధవారం రోజు వెల్లడైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పలు సబ్జెక్టులలో ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు .ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీష్ గుడ్ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసు సిబ్బంది






**వాస్తవ నేస్తం,జుక్కల్ (మద్నూర్):** జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద, డోంగ్లి మండలాలలోని మంజీర పరివాహక ప్రాంతం నుండి ప్రతిరోజు రాత్రి పదుల సంఖ్యలో తెల్ల బంగారాన్ని యదెచ్చేగా రవాణా చేస్తున్న మమ్మల్ని అడిగే వారు ఎవరు లేరు అన్నట్టు మంజీరా నదిని కొల్లగొడుతున్న అక్రమ ఇసుక రవాణా దారులను బుధవారం ఉదయం ఖథగావ్ గ్రామ శివారులో గల మంజీర నది నుండి, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ఒక బొలెరో వాహనాన్ని ధోతి శివారులో పట్టుకోవడం జరిగిందని వారిలో ఆరుగురు వ్యక్తులు, మహారాష్ట్ర కు చెందిన ఒకరిపై కేసు నమోదు చేయడం జరిగిందని మద్నూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తెలిపారు.

# ఇంటర్ ఫలితాలలో కోదాడ విద్యార్థుల ప్రతిభ




**వాస్తవ నేస్తం,అనంతగిరి:** బుధవారం విడుదలైన తెలంగాణా ఇంటర్ ఫలితాలలో కోదాడ లోని పలు ప్రయివేట్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి , జిల్లా స్థాయి మార్కులను సాధించినట్లు ఆయా కళాశాలల నిర్వాహకులు వేర్వేరు ప్రకటనలలో తెలిపారు . పట్టణానికి చెందిన శ్రీవిద్య - కవిత కళాశాలలకు చెందిన ప్రదం సంవత్సర విద్యార్థులు ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను చెన్నా కావ్య 467 , ఎలమర్తి ప్రహర్షిని 466 , బైపీసీ విభాగంలో కుంభజడ సౌమ్య 433 మార్కులు సాధించారు . సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఇదే కళాశాలకు చెందిన కృతిక్ రోషన్ 1000 మార్కులకు గాను 986 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు . ఎన్ఆర్ఎస్ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సర విద్యార్థి భట్టు శిరీష శ్రీ బైపీసీ విభాగంలో 440 మార్కులకుగాను 435 మార్కులు , ఎంపీసీ విభాగంలో గాయత్రి 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించారు . అలాగే పట్టణానికి చెందిన శ్రీ మేధా కళాశాలకు చెందిన ఎంపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థి వెంకట సాయిరాం 470 మార్కులకు గాను 467 , సీనియర్ ఇంటర్ ఎంపీసీ లో ఎం మనీషా 1000 మార్కులకు 989 మార్కులు సాధించినట్లు తెలిపారు . పట్టణంలోని సుగుణ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపీసీ మొదటి సంవత్సరం విభాగంలో ఎస్కే కరిష్మా 470 మార్కులకు 466 , బైపీసీ విభాగంలో కె శైలజ 440 మార్కులకు 435 మార్కులు , ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో బి తేజశ్రీ 1000 మార్కులకు 987 , ఎస్కె సానియా 944 మార్కులు సాధించారు . రేస్ కళాశాలకు చెందిన విద్యార్థి జె. ఓజస్వి , ఈ. సన్నీ జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 466 , బైపీసీ విభాగంలో డి. కీర్తనా రెడ్డి కి 440 మార్కులకు గాను 426 మార్కులు , ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో నెల్లూరు ప్రవంతి , రెడ్డి శ్రీ నిత్యా లు 1000 మార్కులకుగాను 984 మార్కులు , బైపీసీ నందు రుక్సానా నస్రిన్ 979 మార్కులు సాధించారని తెలిపారు . అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయా కళాశాలల యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు.

# దైవచింతనం తోనే మోక్షప్రాప్తి





**వాస్తవనేస్తం,బజార్హత్నూర్:** మండలంలోని భూతాయి బి గ్రామంలో గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న అఖండ హరినామ చింతనం కార్యక్రమం ముగింపు సందర్భంగా బుధవరం రోజు మావులి మహరాజ్ ముండే సిందగికర్ సంకీర్తనం చేశారు. ఈ సందర్భంగా మహరాజ్ మాట్లాడుతూ మోక్ష ప్రాప్తి జరగాలంటే దైవచింతనం ఏకైక మార్గం అని ప్రతి ఒక్కరు చడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచి అలవాట్లను అలవర్చుకోవాలి అని తల్లిదండ్రులు దేవా చేయడమే దైవ చింతనం అని సమస్త జీవకోటి పైన ప్రేమనురాగం కలగిఉండలని పేర్కొన్నారు. శ్రీకృష్ణుని బాల్య జీవితంలో ని మధురమైన క్షణాలను వివరించారు. ఈ కార్యక్రమం గ్రామంలోని యువకులు పెద్దల సహకారంతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు చిన్నారులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గోనడం తో గ్రామంలోపండుగా వాతావరణం తలపించింది. రిటైడ్ ఆర్మీ చాటే గణేష్ మరియు స్థానిక మాజీ సర్పంచ్ ఫడ్ జ్ఞానేశ్వర్ లకు మహరాజ్ సన్మానించడం జరిగింది. అనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# రుణమాఫీ మంటలు





**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాలు గు నెలల్లో 5 గ్యారంటీలను అమలు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. కొడంగల్ లో ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్నారు.

పంద్రాగస్టులోపు రైతురుణ మాఫీ చేస్తామని తెలిపారు. తాను బాధ్యత తీసుకున్న రోజు రూ. 3900 కోట్ల లోటు బడ్జెట్ ఉందని 5 నెలల్లో రూ. 26 వేల కోట్లు అప్పు కట్టానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉంటే ఆదుకున్నామని తెలిపారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేసుకుంటారా అని సీఎం రేవంత్ రెడ్డి హరీశ్ రావుకు సవాల్ విసిరారు. సేవాలాల్ సాక్షిగా పంద్రాగస్టు లోగా రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తాం.. రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేస్తావా అని హరీష్ మాట్లాడుతుండని మండిపడ్?రు పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తే నీ పార్టీని రద్దు చేసుకుంటావా? ఈ సవాల్ కు హరీష్ సిద్ధమా..? అని ప్రశ్నించారు. నేను మాట ఇస్తే ఎలా ఉంటుందో పోయి మీ మామను అడుగు అని సవాల్ చేశారు. అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ఎందుకు ఓడించాలో ప్రజల వద్ద వంద కారణాలు ఉన్నాయి. రైతు రుణమాఫీపై మాట తప్పినందుకు, రైతు భరోసాపై మాట తప్పినందుకు, రూ. 500 బోనస్‌పై మాట తప్పినందుకు, ఆసరా పెన్షన్లపై మాట తప్పినందుకు, మహిళలకు రూ. 2,500 సాయం అందించనందుకు, కల్యాణలక్ష్మి ద్వారా తులం బంగారం ఇస్తామని మాట తప్పినందుకు, నిరుద్యోగ భృతిపై మాట తప్పినందుకు.. కాంగ్రెస్‌ను ఓడించాలి. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ఎందుకు చేయలేదు? 'పంద్రాగస్టు లోపు రైతుల పంట రుణాలు మాఫీ చేస్తవా? రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా?' అని సీఎం రేవంత్‌కు మాజీమంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. రైతుబంధు ఇవ్వని రేవంత్‌రెడ్డి.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తారా? అని ఎద్దేవా చేశారు. దేవుళ్లను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయటం తగదని సీఎంకు హితవు పలికారు. ఆగస్టు 15న రుణమాఫీ చేస్తానని ఎవరి చెవుల్లో పువ్వులు పెడతావని ప్రశ్నించారు. డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తానని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానన్నారు. 33 వేల ఓట్ల మెజార్టీతో తనని గెలిపించారని తాను నామినేషన్ వేశాక ఒక్కసారి కూడా కొడంగల్ రాలేదని తెలిపారు. అయినా కొడంగల్ ప్రజలు తనని గుండెల్లో పెట్టుకుని చూశారని పేర్కొన్నారు. కేసీఆర్‌లా తాను ఫామ్ హౌస్‌కు పరిమితమవ్వలేదని రోజుకు 18 గంటలు కష్టపడుతున్నాని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాలేదని కానీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి 5 సార్లు వచ్చానని అన్నారు. బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగందన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌లో ఎలాంటి పురోగతి లేదని చెప్పారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే కొడంగల్‌కు 5 వేల కోట్ల రూపాయల నిధుల తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 4 వేల కోట్ల రూపాయలతో మక్తల్- నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చామని.. దీంతో లక్షా 30 వేల ఎకరాలకు నీటిని ఇస్తామని అన్నారు. కృష్ణా జలాలను అడ్డుకున్నది డీకే అరుణ అని ఫైర్ అయ్యారు.

# గుండె జబ్బులు ఉన్న వారు తీపి పదార్థాలు తినొచ్చా?




ఉరుకులు పరుగుల జీవితం.. ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం.. అయితే.. ముఖ్యంగా తీపి పదార్థాలు అనారోగ్య సమస్యలను పెంచుతున్నాయి. వాస్తవానికి ఎక్కువ చక్కెర తినడం ఎవరికైనా చాలా హానికరం. స్వీట్లు తినడం వల్ల బరువు పెరగడం, డిప్రెషన్, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయి. అయితే, హార్ట్ పేషెంట్ (హృదయ రోగులు) స్వీట్లు తినాలా అనే ప్రశ్న తరచూ తలెత్తుతుంది.. హార్ట్ పేషెంట్ తీపి పదార్థాలు తినొచ్చో లేదో ఇప్పుడు తెలుసుకోండి.. వాస్తవానికి గుండె రోగి రోగనిరోధక శక్తి చాలా బలహీనంగా ఉంటుంది. అందువల్ల స్వీట్లు తినడం వల్ల ఇతర తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. మిఠాయిలు ఎక్కువగా తినడం వల్ల ట్రైగ్లిజరైడ్స్ స్థాయి పెరుగుతుంది. ఇది ఒక రకమైన కొవ్వు పదార్థం.. ఇది గుండె సమస్యను మరింత పెంచుతుంది. అధిక మొత్తంలో చక్కెర ఉన్న ఆహార పదార్థాలను తినడం వల్ల హై బీపీ రిస్క్ పెరుగుతుంది. అధిక రక్తపోటుతో బాధపడే వారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా ఎక్కువ అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ చక్కెర తినడం వల్ల శరీరంలో సోడియం పొటాషియం సహజ సమతుల్యత దెబ్బతింటుంది. ఇది హార్ట్ రిస్క్ ను మరింత పెంచుతుంది. తీపి పదార్థాలు పానీయాలు శరీరంలో కేలరీలను చాలా పెంచుతాయి. దీని కారణంగా పోషకాల లోపం మొదలవుతుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ స్వీట్లు తింటుంటే, అలాంటి వారు బరువు పెరుగుతారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.బరువు పెరగడం అనేది ఒక వ్యాధి కాదు కానీ దాని కారణంగా అనేక ఇతర వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. గుండెపోటుకు అనేక కారణాలలో ఒకటి బరువు పెరగడం..హృద్రోగులు, స్వీట్ ఎక్కువగా తినడం ఆరోగ్యానికి మంచిది కాదని.. పేర్కొంటున్నారు. కావున సాధ్యమైనతంత వరకు తీపి పదార్థాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. మితంగా తింటే పర్వాలేదు కానీ.. ఎక్కువగా తింటే హాని తప్పదని హెచ్చరిస్తున్నారు.

# పెరుగులో ఇవి కలిపి తింటే మలబద్ధకం




ప్రస్తుత ఉరుకులపరుగుల జీవితంలో సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అందులో మలబద్ధకం సమస్యను ఒకటి. ఆరోగ్యంగా ఉండాలంటే మన రోజువారి ఆహారపు అలవాట్లు మెరుగుపరచడంతో పాటు, పెరుగును ఆహారంలో చేర్చుకుంటే, మలబద్ధకం నుండి ఉపశమనం పొందడమే కాకుండా, అనేక ఇతర ప్రయోజనాలు కూడా పొందుతారు.ముఖ్యంగా వేసవి కాలంలో డైరీప్రొడక్ట్ డైలీ డైట్ లో తప్పనిసరిగా ఉండేట్లు చూసుకోవాలి. డైరీప్రొడక్ట్స్ లో ప్రోబయోటిక్స్ అధికంగా ఉండటం వల్ల శరీరంలో వ్యాధినిరోధకత పెంచుతుంది. అనారోగ్య సమస్యలు దూరం అవుతాయి. పెరుగులో ఉండే ప్రోలాక్టిన్ మరియు ప్రోబయోటిక్స్ ఉండటం వల్ల ఇవి కలిపి తింటే మలబద్దకం నుండి ఉపశమనం లభిస్తుంది. మరెన్నో లాభాలు కూడా ఉన్నాయి. మలబద్ధకం నుండి విముక్తి పొందాలంటే, పెరుగుతో వీటిని తినండి. ఆరోగ్యంగా ఉండటానికి, రోజువారీ ఆహారంలో పెరుగును చేర్చుకోవడం మంచిది, అయితే మలబద్ధకం వంటి సమస్యలను వదిలించుకోవడానికి పెరుగు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. క్యాల్షియం, ప్రొటీన్లు, ఫైబర్ మరియు అనేక ఇతర విటమిన్లు మరియు మినరల్స్ సమృద్ధిగా ఉన్న పెరుగును మీ ఆహారంలో చేర్చుకుంటే, మీరు మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం పొందడమే కాకుండా అనేక ఇతర ప్రయోజనాలను పొందుతారు. మీ ఆహారంలో పెరుగును చేర్చుకోవడం వల్ల మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది మరియు ఇది మీ జుట్టు మరియు చర్మానికి కూడా మేలు చేస్తుంది. కాబట్టి మనం పెరుగుతో పాటు ఏయే ఆహారాలతో ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చో తెలుసుకుందాం. పెరుగు ప్రోబయోటిక్ మరియు మంచి మొత్తంలో ఫైబర్ కలిగి ఉంటుంది, అయితే దోసకాయలో మంచి మొత్తంలో నీరు ఉంటుంది. ఈ రెండు విషయాల కలయిక ప్రేగులలో పేరుకుపోయిన మలాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. దీని వల్ల మలబద్ధకం ఉన్నవారు చాలా ప్రయోజనం పొందుతారు. వేయించిన జీలకర్రను గ్రైండ్ చేసి పెరుగులో కలుపుకుని అందులో కొద్దిగా రాళ్ల ఉప్పు లేదా నల్ల ఉప్పు వేసి తింటే జీర్ణశక్తి మెరుగుపడి అజీర్ణం వంటి సమస్యల నుంచి బయటపడతారు. ఈ విధంగా, మీరు మీ ఆహారంలో పెరుగును చేర్చుకుంటే, అది బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది.

# చింత చిగురులో అద్భుత పోషకాలు..



చింత చిగురు.. తీపి, పులుపు, ఒగురు మిళతమై ఉండే అద్భుతమైన పోషకాలు కలిగిన ఆకు కూరగా దీనిని పేర్కొనవచ్చు. అయితే ఇది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండదు.సీజనల్ వైజ్‌గా లభిస్తుంది. సంవత్సరానికి రెండు లేదా మూడు సార్లు చింత చెట్లు పూత దశకు వస్తుంటాయి. ఈ దశకు ముందు పాత ఆకులు రాలిపోతూ.. కొత్త ఆకులు చిగురిస్తుంటాయి. వీటినే చింత చిగురుగా పేర్కొంటారు. పప్పులో, వంకాయల్లో, నాన్ వెజ్‌లో కలిపి వండుకుని తింటుంటారు. అయితే ఇందులో అనేక పోషకాలు ఉంటాయి కాబట్టి ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెప్తున్నారు. ముఖ్యంగా థైరాయిడ్ సమస్యను దూరం చేయడంలో చింత చిగురు అద్భుతంగా ఉపయోగపడుతుందట. చింత చిగురులో ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటంవల్ల చింత చిగురును తినేవారిలో చెడు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది. ఒళ్లు, కీళ్ల నొప్పులు తగ్గుతాయి. అంతేకాకుండా ఆస్కార్బిక్ యాసిడ్, విటమిన్ సి, టార్టారిక్ యాసిడ్స్ ఉండటం మూలంగా చింత చిగురును ఆహారంలో భాగంగా యూజ్ చేయడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతోపాటు చింత చిగురును నీటిలో ఉడికించి, ఆ తర్వాత ఆ కషాయంతో పుక్కిలిస్తే పంటి, గొంతు నొప్పులు తగ్గుతాయి.

# మల్టీవిటమిన్ సప్లిమెంట్స్ తీసుకుంటే జరిగేది ఇదే!



నేటి కాలంలో మల్టీవిటమిన్స్ తీసుకునే ట్రెండ్ బాగా పెరిగింది. శరీరంలోని పోషకాల లోపాన్ని అధిగమించేందుకు అనేక మంది వీటిని తీసుకుంటున్నారు. దీంతో వివిధ బ్రాండ్ల మల్టీవిటమిన్‌లకు మార్కెట్‌లో ఫుల్ డిమాండ్ పెరిగింది.వీటిని ట్యాబ్లెట్లు, పౌడర్, ఎనర్జీ డ్రింక్స్ రూపంలో మార్కెట్లలో విక్రయిస్తున్నారు. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో విటమిన్లు, ప్రొటీన్లు, ఐరన్, కాల్షియం లోపం భర్తీ చేయవచ్చని భావిస్తుంటారు. కానీ మల్టీవిటమిన్ల గురించి జరుగుతోన్న ఈ ప్రచారం వల్ల చాలామంది వైద్యులను సంప్రదించకుండానే వాటిని తీసుకోవడం మొదలుపెడుతున్నారు. ఇలా నెలలు, సంవత్సరాల తరబడి వీటిని తీసుకుంటున్నారు. డైట్ సప్లిమెంట్ల మార్కెట్ రూ.43,650 కోట్లకు చేరుకుందని ×హీూ=జ గ్రూప్ తాజా నివేదిక వెల్లడిస్తోంది. 2028 నాటికి అది రూ.95,810 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది. దీనికి కారణం పట్టణ ప్రాంతాల్లో మల్టీవిటమిన్ సప్లిమెంట్ల డిమాండ్ వేగంగా పెరగడమే. ఢిల్లీలోని రాజీవ్ గాంధీ ఆసుపత్రికి చెందిన డాక్టర్ అజిత్ జైన్ మాట్లాడుతూ.. నేటి సోషల్ మీడియా, గూగుల్ కాలంలో ప్రతి ఒక్కరూ తమ వైద్యాం తామే చేసుకుంటున్నారు. శరీరంలో చిన్నపాటి సమస్య వచ్చిన వెంటనే గూగుల్‌లో వెతికి మందులు తెచ్చుకుని, వాడుతున్నారు. మల్టీవిటమిన్ల విషయంలో కూడా ఇదే జరుగుతుంది. టీవీల్లో ప్రకటనలు చూసి వాటిని తీసుకునే ట్రెండ్ పెరిగింది. కానీ ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. మల్టీవిటమిన్లు తీసుకోవడం ద్వారా సమతుల్య ఆహారం తీసుకోవడం జరగదు. ఫలితంగా మూత్రపిండాలు, కాలేయం దెబ్బతింటాయి. నిజానికి ప్రత్యేకంగా శరీరానికి మల్టీవిటమిన్స్ అవసరం లేదు. శరీరంలో ఏ విటమిన్ లోపిస్తే ఆ విటమిన్ మాత్రమే తీసుకోవాలి. ఉదాహరణకు శరీరంలో విటమిన్ ఐ లేదా దీ12 లోపం ఉంటే, అది లభించే మెడిసిన్ మాత్రమే తీసుకోవాలి. అది కూడా వైద్యులను సంప్రదించిన తర్వాత మాత్రమే వాడాలి. ఎందుకంటే మల్టీవిటమిన్లలో విటమిన్ ఎ, ఇ కూడా ఉంటాయి. ఈ విటమిన్ల లోపం చాలా అరుదుగా కనిపిస్తుంది. కానీ అవసరం లేకపోయినా వాటిని అనేక మంది తీసుకుంటూ ఉంటారు. ఫలితంగా లేనిపోని సమస్యలు వచ్చిపడతాయి. విటమిన్‌ూ అధిక మోతాదులో తీసుకుంటే వాంతులు, విరేచనాలకు కారణమవుతుంది. అలాగే విటమిన్ జు అధిక మోతాదులో తీసుకుంటే రక్తపోటులో ఆకస్మిక పెరుగుదల లేదా తగ్గుదలకు కారణమవుతుంది. మల్టీవిటమిన్లు తీసుకునే ముందు వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఢిల్లీలోని సీనియర్ వైద్యుడు డాక్టర్ అజయ్ కుమార్ చెబుతున్నారు. పరీక్ష ద్వారా లోపం ఉన్న విటమిన్ కోసం మాత్రమే మెడిసిన్ తీసుకోవాలి. డాక్టర్ మన దేశంలో అనేక మందికి విటమిన్ డి, బి12 లోపం ఉండటం సాధారణం. ఈ విటమిన్లు లోపం ఉంటే డాక్టర్ సలహా ప్రకారం మందులు తీసుకోవాలి.

# స్థానిక వార్తలు

# వ్యవసాయ ఎగుమతుల్లో 9% పతనం



**న్యూఢిల్లీ :** భారత వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో పతనం చోటు చేసుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి సమయంలో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు 8.8 శాతం క్షీణించి 43.7 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఎర్ర సముద్ర సంక్షోభం, రష్యాఉక్రెయిన్ యుద్ధం పరిణామాలకు తోడు బియ్యం, గోధుమలు, పంచదార వంటి కీలక వస్తువుల ఎగుమతులపై విధించిన పరిమితుల వల్ల పతనం చోటు చేసుకుంది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గణంకాల ప్రకారం.. 202223 ఇదే 11 మాసాల్లో 47.9 బిలియన్ డాలర్ల వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు జరిగాయి. భారత వ్యవసాయ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లోనూ భారీ తగ్గుదల చోటు చేసుకుంది. 2022-23లో 4.7 శాతం వృద్ధిని సాధించగా.. 2023-24లో కేవలం 0.7 శాతం పెరుగుదలను నమోదు చేసింది.అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎపిఇడిఎ) జాబితాలోని 24 ప్రధాన వస్తువులలో 17 ఉత్పత్తులు సానుకూల వృద్ధిని నమోదు చేశాయి. తాజా పండ్లు, గేదె మాంసం, ప్రాసెస్ చేసిన కూరగాయలు, బాస్మతి బియ్యం, అరటిపండ్లు ఎగుమతుల్లో వృద్ధి చోటు చేసుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో బియ్యం, గోధుమలు, చక్కెర, ఉల్లి వంటి వస్తువులపై ఆంక్షలతో సుమారు 5-6 బిలియన్ డాలర్ల వ్యవసాయ ఎగుమతులను దెబ్బతీశాయని ఒక అధికారి తెలిపారు. 2022-23 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి కాలంలో 4.2 బిలియన్ డాలర్ల బాస్మతీ బియ్యం ఎగుమతయ్యాయి. 2023-24 ఇదే సమయంలో 22 శాతం వృద్ధితో 5.2 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి.ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ఎగుమతులపై ఎటువంటి ప్రభావం చూపలేదని ఓ అధికారి తెలిపారు.

## నాలుగు నెలలు కాకుండానే..

## మార్కెటింగ్ టీమ్ మొత్తానికి మంగళం!



ఎలాన్ మస్క్ నేతృత్వంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన సంస్థ టెస్లా కంపెనీ వ్యాప్త తొలగిం పులలో భాగంగా కొత్తగా ఏర్పడిన మార్కెటింగ్ బృందం మొత్తాన్ని తొలగించింది. సాంప్రదాయ ప్రకటనలకు భిన్నంగా కొన్ని నెలల కిందటే చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎలాన్ మస్క్ ఈ టీమ్‌ను ఏర్పాటు చేశారు.సీనియర్ మేనేజర్ అలెక్స్ ఇంగ్రామ్ పర్యవేక్షణలో యూఎస్‌లో 40 మంది ఉద్యోగులతో ఏర్పాటు చేసిన "గ్రోత్ కంటెంట్" టీమ్ అంతటినీ తొలగించిట్లు తెలిసింది. గ్లోబల్ టీమ్‌కు నాయకత్వం వహించిన ఇంగ్రామ్, జార్జ్ మిల్‌బర్న్‌లను తొలగించినట్లు వారు తెలిపారు. అయితే ఐరోపాలో కంపెనీకి ఇప్పటికీ తక్కువ సంఖ్యలో మార్కెటింగ్ సిబ్బంది ఉన్నట్లు ఒకరు చెప్పారు. అలాగే కాలిఫోర్నియాలోని హాథ్రోన్‌లో ఉన్న టెస్లా డిజైన్ స్టూడియో సిబ్బందిలో కూడా గణనీయమైన తొలగింపులు జరినట్లుగా తెలిసింది. కాగా బ్లూమ్‌బెర్గ్ నివేదికకు ఎలాన్ మస్క్ ప్రతిస్పందిస్తూ కంటెంట్ బృందం పని గురించి 'ఎక్స్' పోస్ట్‌లో "ప్రకటనలు చాలా సాధారణంగా ఉంటున్నాయి.. ఏదైనా కారుకైనా సరిపోవచ్చు" అంటూ రాసుకొచ్చారు. తొలగింపులకు గురైన గ్రోత్ టీమ్‌ను ఇంగ్రామ్ నాలుగు నెలల క్రితం నుంచే నిర్మించడం ప్రారంభించారు. టెస్లా గ్రోత్ టీమ్ తొలగింపు సంస్థలో అతిపెద్ద ఉద్యోగాల కోతను సూచిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ సిబ్బందిలో 10 శాతం మందిని తొలగించనున్నట్లు ఎలాన్ మస్క్ గతవారం తెలిపారు.

## చిన్న పరిశ్రమలకు మరిన్ని లోన్లు




**న్యూఢిల్లీ:** సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలలో (ఎంఎస్ ఎంఈ) ఈక్విటీ పెట్టుబ డులను పెంచడానికి కేంద్రం ప్రయత్నాలను ప్రారంభించింది. ముఖ్యంగా వీటికి అసంఘటిత రంగంలో ఫైనాన్సింగ్ అవకాశాలను పెంచడానికి మార్గాలను వెతుకుతోంది.ఢిల్లీలో సోమవారం జరిగిన సమావేశంలో కేంద్ర ఎంఎస్?ఎంఈల మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఆర్థిక సేవల విభాగం ఎంఎస్?ఎంఈలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పరిశ్రమల సంస్థలు ఈ అంశాలపై చర్చించాయి. రాబోయే కొద్ది రోజుల్లో సిఫార్సులు సూచనలతో ముందుకు రావాలని పరిశ్రమ వాటాదారులను కోరారు. ఎస్ఆర్ఐ ఫండ్ (సెల్ఫ్ రిలయంట్ ఇండియా) ద్వారా ఎంఎస్ఎంఈల ఈక్విటీ ఫైనాన్సింగ్‌ను మరింతగా పెంచడం, అసంఘటిత రంగాలలో వ్యాపారాలకు ఫైనాన్సింగ్‌ను పెంచడంపై సమావేశంలో చర్చించామని అధికారులు చెప్పారు. ఎస్?ఆర్?ఐ ఫండ్? 2020లో రూ.50 వేల కోట్ల కార్పస్‌తో ప్రారంభమయింది. అందులో రూ.10,006 కోట్లు కేంద్రం నుంచి, మిగిలినవి ప్రైవేట్ క్యాపిటల్ లేదా వెంచర్ క్యాపిటల్ ఫండ్స్ నుంచి వస్తాయి. గత మూడేళ్ళలో 425 ఎంఎస్?ఎంఈలకు సుమారు రూ.7,593 కోట్ల పెట్టుబడులు వచ్చాయని ఎంఎస్?ఎంఈల మంత్రిత్వ శాఖ గత నెలలో ట్వీట్ చేసింది. అదనంగా, 51 డాటర్ ఫండ్స్‌ను ఎస్ఎస్ఐసీ వెంచర్ క్యాపిటల్ ఫండ్స్ కింద ఎంపిక చేశారు.

# మ్యూచువల్ ఫండ్ ఖాతాలో మళ్లీ కేవైసీ చేశారా?




న్యూఢిల్లీ : చాలా మంది మ్యూచువల్ ఫండ్స్ ఖాతాదారులను మళ్లీ కేవైసీ చేయమని సూచిస్తున్నారు. దీనికి సంబంధించి ఇన్వెస్టర్లకు ఈమెయిల్స్ కూడా వస్తున్నాయి. దీనికి గడువు ఏప్రిల్ 1, 2024 వరకు ఉండేది. కేవైసీ కోసం అధికారి కంగా చెల్లుబాటు అయ్యే పత్రాల జాబితాలో మార్పుల కారణంగా ఈ అవసరం ఏర్పడింది. ఇంతకుముందు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి ఖాతా కేవైసీ కోసం బ్యాంక్ స్టేట్‌మెంట్, యుటిలిటీ బిల్లు ఉపయోగించారు. వారిని ఓవీడీ జాబితాలో చేర్చారు. కానీ, ఇప్పుడు వారిని ఓవీడీ జాబితా నుంచి తొలగించారు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, ఇప్పుడు తొలగించిన ఓవీడీ ద్వారా కేవైసీ చేసిన వారు ఇప్పుడు ఏమి చేయాలి? అలాంటి వ్యక్తులు మళ్లీ ఆన్‌లైన్‌లో కేవైసీ చేయవచ్చా? పాన్‌తో ఆధార్ లింక్ చేయబడి, మొబైల్ నంబర్‌ను ఆధార్‌తో లింక్ చేసిన వ్యక్తులు మళ్లీ ఆన్‌లైన్‌లో కేవైసీ ప్రాసెస్ చేయవచ్చు. దీని కోసం మీరు మీ మ్యూచువల్ ఫండ్ కంపెనీ ప్లాట్‌ఫారమ్‌కు వెళ్లాలి. పాన్‌కి ఆధార్‌ను లింక్ చేసినప్పుడు ఈ ప్రక్రియ చాలా సులభం అవుతుంది. ఆన్‌లైన్ చిరునామా ధృవీకరణ ఆధార్ ద్వారా చేయబడుతుంది. ఇది మళ్లీ కేవైసీకి చాలా ముఖ్యమైనది. ఇప్పటికే ఉన్న కేవైసీలో ఏదైనా వ్యత్యాసం ఉంటే, దాన్ని ఆఫ్‌లైన్‌లో అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. మీరు మీ ఆధార్ కార్డ్‌ని పాన్‌తో లింక్ చేయకుంటే, మీరు ఆన్‌లైన్‌లో కేవైసీని అప్‌డేట్ చేయలేరు. మీ ప్రస్తుత కేవీఎస్ఐ సమాచారంలో ఏదైనా పొరపాటు ఉంటే లేదా స్పెల్లింగ్ తప్పుగా ఉంటే, మీరు దాన్ని ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయలేరు. దీని కోసం మీరు కేఆర్ఏ కార్యాలయానికి వెళ్లాలి.

## బ్యాటరీ ప్లాంట్ల ఏర్పాటుకు 'అమరరాజా' సహా 7 కంపెనీల బిడ్



**న్యూఢిల్లీ :** ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం కింద బ్యాటరీ ప్లాంట్లు స్థాపించేందుకు అమరరాజా అడ్వాన్స్‌డ్ సెల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ సహా 7 కంపెనీల నుంచి బిడ్‌లు అందినట్లు ప్రభుత్వం వెల్లడించింది.మిగతా 4 కంపెనీల్లో ఏసీఎంఈ క్లీన్‌టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అన్వి పవర్ ఇండస్ట్రీస్, లుకాస్ టీవీఎస్, వారీ ఎనర్జీస్ సంస్థలు ఉన్నాయి. 10 గిగావాట్ అవర్ (జీడబ్ల్యూహెచ్) సామర్థ్యంతో బ్యాటరీ ప్లాంట్లు ఏర్పాటు చేసే సంస్థలకు పీఎల్ఐ పథకం కింద రూ.3,620 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈ ఏడాది జనవరి 24న 10 జీడబ్ల్యూహెచ్ సామర్థ్యానికి టెండర్ పిలవగా, మొత్తంగా 70 జీడబ్ల్యూహెచ్ సామర్థ్యంతో బ్యాటరీ తయారీ యూనిట్ల ఏర్పాటుకు సుముఖత చూపుతూ బిడ్‌లు వచ్చాయి. అంటే 7 రెట్ల అధిక స్పందన లభించింది. 10 గిగావాట్ అవర్ అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ (ఏసీసీ) తయారీకి ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల కోసం రీబిడ్డింగ్ ప్రక్రియను మంత్రిత్వశాఖ చేపట్టింది. దీనికి సంబంధించి ప్రి-బిడ్ సమావేశం ఫిబ్రవరి 12న జరిగింది. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఏప్రిల్ 22కాగా.. సాంకేతిక బిడ్‌లు మంగళవారం తెరిచారు.

# స్పోర్ట్స్

# టీ20 వరల్డ్‌కప్ జట్టు ఇదే.. హార్దిక్‌కు నో ప్లేస్.. ఓ అనూహ్య ఎంపిక..!




ఈ ఏడాది జూన్ 1 నుంచి ప్రారంభంకానున్న టీ20 ప్రపంచకప్ కోసం విశ్లేషకులు, మాజీలు తమతమ ఫేవరెట్ జట్లను ప్రకటిస్తున్నారు. పలానా జట్టులో పలాన ఆటగాడు తుది జట్టులో ఉండాలని ఇప్పటి నుంచి అంచనాలు మొదలయ్యాయి. తాజాగా టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా తన ఫేవరెట్ ప్లేయింగ్ ఎలెవెన్‌ను (భారత్) ప్రకటించాడు. సెహ్వాగ్ ఫేవరెట్ జట్టులో అందరూ ఊహించిన చాలామంది ఆటగాళ్లు ఉన్నారు. రోహిత్, కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, బుమ్రా.. ఇలా మెజార్టీ శాతం అంచనా వేస్తున్న ఆటగాళ్లు సెహ్వాగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఉన్నారు. అయితే సెహ్వాగ్ ఫేవరెట్ ఎలెవెన్‌లో అందరి అంచనాలకు విరుద్ధంగా ఒక్క ఆటగాడికి మాత్రం చోటు దక్కలేదు. అతడే హార్దిక్ పాండ్యా.

కొందరు హార్దిక్‌కు టీ20 వరల్డ్‌కప్ జట్టులో చోటు కష్టమని అంటున్నప్పటికీ భారత సెలెక్టర్లు హార్దిక్‌కు మొండిచెయ్యి చూపించేంత పెద్ద సాహసం చేయకపోవచ్చని అంచనా. అయితే సెహ్వాగ్ మాత్రం ఎవరి అభిమతంతో తనకు పనిలేదన్నట్లు తన ఫేవరెట్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో హార్దిక్‌కు అవకాశం ఇవ్వలేదు.

తన ఫేవరెట్ టీమిండియాలో హార్దిక్‌కు చోటివ్వని సెహ్వాగ్ ఓ అనూహ్య ఎంపిక చేసుకున్నాడు. అతడే సందీప్ శర్మ. తాజాగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో సందీప్ రాజస్థాన్ తరఫున ఆడుతూ ఇరగదీశాడు. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సందీప్ 4 ఓవర్లలో 18 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. కేవలం ఇదొక్క ప్రదర్శన కారణంగానే సెహ్వాగ్ సందీప్‌కు తన జట్టులో చోటు ఇచ్చి ఉండడు. సందీప్‌కు స్లాగ్ ఓవర్స్‌లో మంచి రికార్డు ఉంది. కీలక సమయాల్లో సందీప్ అద్భుతమైన స్లో యార్కర్లు వేసి ప్రత్యర్థులను ఇరుకున? పెట్టాడు. ఈ విషయాలను పరిగణలోకి తీసుకునే సెహ్వాగ్ సందీప్‌కు తన జట్టులో చోటు కల్పించి ఉంటాడు. సెహ్వాగ్ తన ఫేవరెట్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో శుభ్‌మన్ గిల్, సంజూ శాంసన్, చహల్ లాంటి ఆటగాళ్లకు చోటు కల్పించలేకపోయాడు. సమీకరణల దృష్ట్యా వీరికి అవకాశం దక్కి ఉండకపోవచ్చు.

టీ20 వరల్డ్‌కప్ కోసం సెహ్వాగ్ ఫేవరెట్ ప్లేయింగ్ ఎవెలెన్ (టీమిండియా)..
రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, రింకు సింగ్ లేదా శివమ్ దూబే, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, సందీప్ శర్మ

## ఫీల్డ్ అంపైర్ల పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సిద్దూ





క్రికెట్‌లో టెక్నాలజీ రాజ్యమేలుతున్న ప్రస్తుత తరుణంలో ఫీల్డ్ అంపైర్ల పాత్రపై టీమిండియా మాజీ క్రికెటర్, ప్రముఖ వ్యాఖ్యాత నవ్‌జ్యోత్ సింగ్ సిద్ధూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టెక్నాలజీ ఉపయోగించి 90 శాతం నిర్ణయాలు థర్డ్ అంపైర్లు తీసుకుంటుంటే ఫీల్డ్ అంపైర్లు నామమాత్రంగా మారారని అన్నాడు. ఫీల్డ్ అంపైర్ అంటే ప్రతి నిర్ణయాన్ని థర్డ్ అంపైర్‌కు వదిలేయడం కాదని తెలిపాడు. ఫీల్డ్ అంపైర్లు విచక్షణ ఉపయోగించి సొంత నిర్ణయాలు తీసుకుంటేనే క్రికెట్‌కు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డాడు. ప్రతి విషయాన్ని థర్డ్ అంపైరే తీసుకోవాల్సి వస్తే ఫీల్డ్ అంపైర్ అవసరమే లేదన్నాడు. ఇటీవల కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లి సంఘటనను దృష్టిలో పెట్టుకుని సిద్దూ ఈ మేరకు వ్యాఖ్యానించాడు. ఆ మ్యాచ్‌లో హర్షిత్ రాణా బౌలింగ్‌లో నడుము కంటే ఎత్తులో వచ్చిన ఫుల్ టాస్ బంతికి కోహ్లి ఔటయ్యాడు. నో బాల్ కోసం కోహ్లి అప్పీల్ చేసినప్పటికీ థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించాడు. థర్డ్ అంపైర్ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన కోహ్లి.. ఫీల్డ్ అంపైర్‌తో వాగ్వాదానికి దిగి ఆగ్రహంగా మైదానాన్ని వీడాడు. ఈ వివాదాస్పద ఘటన క్రికెట్ వర్గాల్లో పెను దుమారం లేపింది. ఇదిలా ఉంటే, ఐపీఎల్ 2024 సీజన్ ప్రస్తుతం రసపట్టులో సాగుతుంది. ఆర్సీబీ, పంజాబ్ మినహా అన్ని జట్లు ప్లే ఆఫ్స్ రేసులో నిలిచాయి. రాజస్థాన్, కేకేఆర్, సన్‌రైజర్స్ జట్లకు ప్లే ఆఫ్స్ బెర్తులు దాదాపుగా ఖరారు కాగా.. మరో బెర్తు కోసం ఐదు జట్ల మధ్య పోటీ నెలకొంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రాజస్థాన్, కేకేఆర్, సన్‌రైజర్స్, లక్నో, సీఎస్‌కే, గుజరాత్, ముంబై, ఢిల్లీ, పంజాబ్, ఆర్సీబీ వరుస స్థానాల్లో ఉన్నాయి. అన్ని జట్లు మరో 5 లేదా 6 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.

# 664 అంతర్జాతీయ మ్యాచ్‌లు.. 34,357 పరుగులు.. క్రికెట్ లెజెండ్‌కు బీసీసీఐ బర్త్‌డే విషెస్



భారత క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పుట్టిన రోజు నేడు. కోట్ల మంది క్రికెట్ అభిమానుల గుండెల్లో కొలువుదీరిన ఈ క్రికెట్ గాడ్.. నేటితో 51వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సచిన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అభిమానులు, పలువురు ప్రముఖులు సచిన్‌కు సోషల్ మీడియా ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు పెడుతున్నారు. ఈ సందర్భంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సచిన్‌కు ఎక్స్ వేదిగా ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసింది. సచిన్ తన 24 ఏళ్ల క్రికెట్ కెరీర్‌ను ప్రస్తావిస్తూ విషెస్ తెలిపింది. 664 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచుల్లో 34,357 పరుగులు చేసినట్లు గుర్తు చేసింది. 201 వికెట్లు తీసినట్లు తెలిపింది. అదేవిధంగా 2011లో వన్డే వరల్డ్‌కప్ గెలిచిన విషయాన్ని ప్రస్తావించింది. అంతర్జాతీయ మ్యాచుల్లో 100 శతకాలు బాదిన ఏకైక క్రికెటర్ అని కొనియాడింది. క్రికెట్ లెజెండ్‌కు ఇవే మా పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.




# మే 17న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి

టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే గామి సినిమాతో హిట్ కొట్టిన ఈ కుర్ర హీరో తాజాగా మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో వస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఈ మూవీకి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను తెలంగాణ లోక్‌సభ ఎన్నికల అనంతరం మే 17న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా టీజర్‌ను ఏప్రిల్ 27 సాయంత్రం 4.01 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విశ్వక్‌సేన్ మరోవైపు %ఘా%10లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# తమిళ సినిమాలతో.. దూసుకుపోతున్న తెలుగు ముద్దుగుమ్మ



శశికుమార్ హీరోగా నూతన దర్శకుడు మందిర మూర్తి దర్శకత్వంలో 2023లో వచ్చిన చిత్రం 'అయోతి' యశ్‌పాల్ శర్మ, ప్రీతి అస్రానీ హీరోయిన్లుగా నటించగా, పుగళ్, బోస్ వెంకట్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇందులో ప్రీతి అస్రానీ అమాయకమైన యువతిగా నటించి ప్రేక్షకుల మనసుల్లో స్థిరపడిపోయారు. పైగా ఈ చిత్రం సూపర్ హిట్ కావడంతో ఆమెకు ఆఫర్లు తలుపు తడుతున్నాయి. తెలుగులో అవకాశాలు అశించినంతగా లేకున్నా తమిళంలో మాత్రం వరుసగా ఛాన్సులు దక్కించుకుంటోంది. తాజాగా తమిళ సెన్సేషన్ కవిన్ హీరోగా నటిస్తున్న ఐదో చిత్రంలో ప్రీతి అస్రానీ హీరోయిన్‌గా చేస్తోండగా షూటింగ్ ఫైనల్ స్టేజీలో ఉంది. ఈ సినిమాకు ప్రముఖ కొరియోగ్రాఫర్ సతీష్ దర్శకత్వం వహించనున్నారు. 'అయోతి' చిత్రంలో తాను పోషించిన పాత్ర కంటే ఇది పూర్తిభిన్నంగా ఉంటుందని ప్రీతి వెల్లడించింది. అలాగే ఇటీవల ఫైట్ క్లబ్ చిత్రంలో అలరించిన విజయ్ కుమార్ హీరోగా వస్తున్న ఎలక్షన్ అనే చిత్రంలో, రియోరాజ్ హీరోగా నటించే మరో చిత్రంలోనూ ప్రీతి కథానాయికగా నటిస్తోంది. సో అల్ ది బెస్ట్ టూ ప్రీతి అస్రానీ

# దిల్ రాజు 'లవ్‌మీ' విడుదల వాయిదా

టాలీవుడ్ యువ నటులు ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'లవ్‌మీ'. 'ఇఫ్ యు డేర్' ఉపశీర్షిక. దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహిస్తున్నాడు. ఓ కుర్రాడు దెయ్యాన్ని ప్రేమించాలనుకుంటే ఎలా ఉంటుంది? ఏమవుతుంది? అనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదట ఏప్రిల్ 27న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకోని కారణాల వల్ల సినిమా తేదీ వాయిదా పడింది. ఇప్పుడు తాజాగా మరో కొత్త విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మే 25న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రానికి కెమెరా: పీసీ శ్రీరామ్, సంగీతం: కీరవాణి, నిర్మాణ సంస్థ: దిల్‌రాజు ప్రొడక్షన్స్.






# పుష్ప 2 నుంచి ఫస్ట్ సాంగ్ ప్రోమో వచ్చేసింది

అల్లు అర్జున్– సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పుష్ప 2 నుంచి ఫస్ట్ సింగిల్ వచ్చేసింది. పుష్ప పుష్ప అంటూ సాగిపోయే ఈ సాంగ్ ప్రోమోను బుధవారం (ఏప్రిల్ 24) రిలీజ్ చేశారు. కొద్దిరోజుల క్రితమే బన్నీ పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేసిన మేకర్స్.. తాజాగా ఫ్యాన్స్‌కు మరో సర్‌ప్రైజ్ ఇచ్చేందుకు రెడీ అయిపోయారు. పుష్ప పుష్ప అంటూ సాగిపోయే పూర్తి పాటను కార్మికుల దినోత్సవం సందర్భంగా మే 1న విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. పుష్ప చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం ఆగస్ట్ 15న రిలీజ్ కానుంది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కానున్న ఈ చిత్రం బన్నీ మార్కెట్ స్థాయిని పెంచేలా ఉంది. ఈ సినిమా సుమారు రూ.1000 కోట్లకు పైగానే వసూలు చేస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే బాలీవుడ్ థియేట్రికల్ హక్కులు రూ. 200 కోట్లకు అమ్ముడుపోయినట్లు సమాచారం. నార్త్‌లో ఇంతటి భారీ మొత్తానికి అమ్ముడుపోయిన తొలి సినిమాగా పుష్ప రికార్డ్ క్రియేట్ చేసింది. పుష్ప ది రైజ్ చిత్రంతో నేషనల్ అవార్డు అందుకున్న బన్నీ.. తగ్గేదే లే అంటూ ప్రపంచవ్యాప్తంగా తన బ్రాండ్‌ను విస్తరిస్తున్నాడు. అందుకు తగ్గట్లుగానే రెండో భాగాన్ని తెరకెక్కించారు మేకర్స్ . ఈ చిత్రం కోసం సుమారు రూ.400 కోట్ల బడ్జెట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ వారు పెట్టినట్లు సమాచారం. ఈ చిత్రానికి దేవీశ్రీ ప్రసాద్ అందించిన సంగీతం ప్రధాన బలమని చెప్పవచ్చు.



# ధనుష్ కుబేరలో నాగార్జున పాత్ర ఇదేనట!

టాలీవుడ్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు బాగానే ఉంటాయని తెలిసిందే. ఈ సారి ఏకంగా కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సినిమా చేస్తుండటంతో సూపర్ క్యూరియాసిటీ నెలకొంది. %ఐచీూ% (వర్కింగ్ టైటిల్)తో డీ51గా వస్తోన్న ఈ మూవీకి ఇటీవలే కుబేర టైటిల్‌ను ఫైనల్ చేశారని తెలిసిందే. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ లాంఛ్ చేసిన కుబేర ఫస్ట్ లుక్ ఇప్పటికే అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. ధనుష్ చెదిరిన వెంట్రుకలు, మాసిన గడ్డంతో నవ్వుతూ కనిపిస్తుండగాజ. బ్యాక్ డ్రాప్‌లో శివపార్వతుల ఫొటో ఉన్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. కాగా కుబేరలో రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. అక్కినేని నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నాడని తెలిసిందే. తాజాగా నాగ్ పోషిస్తున్న పాత్ర ఇదేనంటూ ఓ వార్త తెరపైకి వచ్చింది. ఈ చిత్రంలో నాగార్జున పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నాడట. నాగార్జున ఈ సినిమాతో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేందుకు కసరత్తులు చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. కుబేర సోషల్ డ్రామా నేపథ్యంలో రాబోతున్నట్టు తెలుస్తోంది. ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ధనుష్ దీంతోపాటు స్వీయ దర్శకత్వంలో డీ50వ సినిమా చేస్తున్నాడు. టాలెంటెడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ ఎస్‌జే సూర్య ఈ మూవీలో కీలక పాత్ర పోషిస్తున్నాడు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com